


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
ఆదివారం | నవంబర్ 05, 2023 | www.navatelangana.com



# గనులపై ప్రచారం కుదరదు

- గేట్ మీటింగ్‌లకు నో.. చెప్పిన సింగరేణి
- కార్మికుల సమయం వృథాతో ఉత్పత్తి తగ్గే ప్రమాదం
- ఇప్పటికే నిబంధనల జారీ
- ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులకు ఉత్తర్వులు

3లో...

# మూలవాగులో దొంగలు..!

- నాయకులు, అధికారుల సహకారంతోనే అక్రమ రవాణా?
- ఎన్నికల బిజీలో రెవెన్యూ అధికారులు
- వేములవాడ కౌన్సిలర్‌కు చెందిన నాలుగు టాక్టర్లకే అనుమతి
- ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం..


యదేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్

గతంలో బంగారం కొనుక్కొని భద్రంగా బీరువాలో దాచుకునేవారు.. నేటి ప్రస్తుత జమానాలో ఇసుకను అక్రమంగా డంపు చేసి తోడుకు వచ్చి దాచుకొని చీకటి వ్యాపారం చేస్తున్నారు. అర గ్రాము బంగారంతో సమానంగా నేడు ట్రాక్టర్ ట్రిప్ ఇసుక సుమారుగా 3000 నుండి 3500 వరకు విక్రయిస్తున్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఇసుక మాఫియాను అరికట్టడానికి రాష్ట్ర సర్కార్ ఇసుక పాలసీ తీసుకువచ్చారు. భవన నిర్మాణ అవసరాల ఉన్న ప్రతి వ్యక్తి ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా ఇసుకను ప్రభుత్వ నిబంధన ప్రకారం సరపరా జరుపుకోవాలి. ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుంది.. అధికారులు ఎన్నికల పనుల్లో నిమగ్నవడంతో ఇసుక మాఫియా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు అండదండలతో యథేచ్ఛగా ఇసుకను మల్లారం రోడ్‌లో గల మూల వాగులో నుంచి దోచుకుపోతోంది.

నవతెలంగాణ - వేములవాడ
వేములవాడ అధికార పార్టీకి చెందిన ఓ కౌన్సిలర్‌కు నాలుగు ఇసుక ట్రాక్టర్లు ఉన్నాయి. అతడే నిత్యం పరిమిషన్ ఇస్తున్నారని ఇసుక రవాణా చేస్తున్నట్టు తెలుస్తోంది. స్థానిక పోలీస్ స్టేషన్లో కొంతమేర మరమ్మత్తులు జరుగుతున్నాయి, వాటికోసం ఇసుక తరలిస్తున్న చెబుతున్నారని తెలిసింది. పట్టణంలో సీసీ, రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం జరుగుతోంది, ఈ ఇసుకను ఆ పనులకు వినియోగిస్తున్నట్టు చెబుతున్నారు. రెవెన్యూ మైనింగ్, పోలీస్ శాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకపోయినా ప్రభుత్వ పనులకు ఉపయోగిస్తున్నామని అక్రమంగా ప్రైవేటు బిల్డర్లకు ఇసుకను సరఫరా చేస్తున్నారు.

మిగతా 2లో...


నిర్మాణంలో ఉన్న భవనం ముందు ఇసుకను డంపు చేస్తున్న ట్రాక్టర్

# జిల్లాలో రెండవ రోజు 4నామినేషన్లు దాఖలు

- మంథని నుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు
- పెద్దపల్లి నుంచి కాంగ్రెస్ అభ్యర్థి విజయరమణారావు




నవతెలంగాణ - పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లాలో మొత్తం మూడు నియోజక వర్గాలలో రెండవ రోజు శనివారం నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయి. రామగుండం నియోజకవర్గంలో రెండవ రోజు బీజేపీ తరపున కందుల సంధ్యారాణి, స్వతంత్ర అభ్యర్థి ముడిమల్ల కీర్తి కాంత్‌లు నామినేషన్ దాఖలు చేశారు. రామగుండం నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు రెండు రోజులలో నలుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణ శ్రీ తెలిపారు. మంథని నియోజకవర్గంలో రెండవ రోజు ఒక నామినేషన్ దాఖలు అయింది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నామినేషన్ దాఖలు చేసినట్లు మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్ తెలిపారు. 25 పెద్దపల్లి నియోజకవర్గంలో రెండవ రోజు ఒక నామినేషన్ దాఖలు అయినట్లు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున చింతకుంట విజయ రమణారావు నామినేషన్ దాఖలు చేశారని, పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు రెండు రోజులలో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సీహెచ్ మధుమోహన్ తెలిపారు.



# ఘనంగా ఘర్ వాపస్

- 'చేయి' కలుపుతున్న మాజీ కాంగ్రెస్ నేతలు
- సొంతగూటికి చేరుతున్న సీనియర్లు
- కాంగ్రెస్‌లోకి.. కొనసాగుతున్న చేరికల పరంపర

హుజూరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజుకు రోజుకు ఆదరణ పెరిగుతూనే ఉంది. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకుల చేరికల పరంపర కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచి బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పని చేసి వివిధ కారణాలతో కాంగ్రెస్‌ను వదిలి వేరే పార్టీలలో చేరిన సీనియర్ నాయకుల నుంచి మొదలుకొని కార్యకర్తలు సైతం అయా పార్టీలకు బై బై చెప్పి మళ్లీ కాంగ్రెస్ కండువాను కప్పుకుంటున్నారు. కొంత మంది స్థానిక నాయకుల పద్ధతులు నచ్చక ఇన్నాళ్లు స్తబ్దుగా ఉన్న నాయకులు సైతం ఉత్సాహంగా పార్టీలోకి తిరిగి యాక్టివ్‌గా పని చేస్తున్నారు.

2లో...

నవతెలంగాణ - హుజూరాబాద్ టౌన్

# మూలవాగులో దొంగలు..!

( మొదటి పేజీ తరువాయి)

ఓ కౌన్సిలర్ అధికారుల సహకారంతో ఈ వ్యవహారం నడుపుతున్నట్టు చర్చజరుగుతోంది. వేములవాడ మునిసిపల్ పాలకవర్గంలో చాలావరకు కౌన్సిలర్లు బడా బడా బిల్డర్లు కావడం ఈ ఇసుక దందాకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నట్టు కనిపిస్తోంది. నిబంధనలు భేఖాతర్ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇసుక రవాణాపై శుక్రవారం డిప్యూటీ ఎమ్మార్వోను వివరణ కోరగా ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో తాము బిజీగా ఉన్నామని, ఎవరికీ పర్మిషన్ ఇవ్వలేదని తెలిపారు. విషయం అధికారులకు వరకు వెళ్లిన పది నిమిషాల్లోనే ఇసుక తరలిస్తున్న వాహనాలు నిలిచిపోవడం గమనార్హం.

**ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం!**

అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ నిర్వాహకులపై ఫిర్యాదు చేస్తే ఫలితం శూన్యం. అధికారులకు సమాచారం ఇస్తే ఇచ్చిన సమాచారం ఇసుక దొంగతనానికి పాల్పడేవారికే చేరుతోంది. రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులకు నెల నెలా మామూలు వచ్చి చేరడంతో తమకేమీ పట్టినట్లుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇసుక రవాణా జరుగుతున్న మండల స్థాయి అధికారులు రెవెన్యూ పోలీస్ మైనింగ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించేవారే కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు.

అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసులు, బైండోవర్లు, ట్రాక్టర్లు, టిప్పర్లు సీజ్ చేసిన వారిలో కొంతైనా మార్పు లేదు. అధికారుల దాడుల్లో ఇసుక వాహనాల యజమానులకు రూ.5000నుండి రూ.10000 జరిమానా విధించిన సులువుగా కట్టి వాహనాలను బయటకు తీసుకువస్తున్నారు. మరలా యథేచ్ఛగా ఇసుకను అక్రమంగా తరలిస్తూ దందాను మూడు ట్రిప్పులు ఆరు డంపులుగా అక్రమ రవాణా సాగుతుంది. ఇసుక తోడైయడం వల్ల భూగర్భ జలాలు అంతరించిపోయి వ్యవసాయ రంగానికి మంచినీటికి కష్టంగా మారే పరిస్థితిలు నెలకొని ఉన్నాయి. ట్రాక్టర్ వాహనాలను మరోసారి దోపిడీకి పాల్పడకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటేే తప్ప ఈ మూల వాగు ఇసుక దోపిడీ కళ్లెం వేయడం సాధ్యం కాదని ప్రజలు భావిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ బీసీ అధ్యక్షుడిగా సమ్మెట సంపత్



**నవతెలంగాణ -హుజురాబాద్ రూరల్ :** కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ హుజురాబాద్ మండల అధ్యక్షుడిగా చెల్పూర్ గ్రామానికి చెందిన సమ్మె సంపత్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతి శ్రీకాంత్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపిక చేసినట్టు తెలిపారు.

## 12వ డివిజన్‌లో ప్రచారం



ఓటర్లను అభ్యర్థిస్తున్న నాయకులు

**నవతెలంగాణ - కరీంనగర్ :** కరీంనగర్ టౌన్ 12వ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల కమలాకర్‌ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాగారపు సత్యనారాయణ యాదవ్, మంచాల రవీందర్ యాదవ్, గీతాంజలి యాదవ్, రాములు యాదవ్, ఐలయ్య యాదవ్, గడ్డి శంకర యాదవ్, చిందం సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిప్పపూర్ బస్టాండ్ వద్ద నాకబందీ

**వాహన తనిఖీల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



తిప్పపూర్ బస్టాండ్ వద్ద నాకబంధిలో భాగంగా వాహన తనిఖీల్లో జిల్లా ఎస్పీ మహాజన్..

**నవతెలంగాణ - వేములవాడ :**

వేములవాడ పట్టణంలోని తిప్పపూర్ బస్టాండ్ వద్ద నాకబంధిలో భాగంగా వాహన తనిఖీల్లో శనివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిల్ మహాజన్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి మద్యం, నగదు, మాధక ద్రవ్యాలు, ప్రలోబపరిచే వస్తువులు సరఫరా కాకుండా జిలా సరిహద్దుల్లో, పట్టణాల్లో, మండల కేంద్రాల్లో విస్తృత తనిఖీలు, నాకబందీలు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. సీజ్ చేసిన నగదుకు సంబంధించి సరైన ధృవ పత్రాలు చూపించగా గ్రీవెన్స్ కమిటీకి రెండు రోజుల్లో రిలీజ్ చేస్తుందని తెలిపారు. 50వేల కంటే ఎక్కువ నగదు తీసుకవేళ్లేవారు సరైన పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ నాగేంద్రచరి, సీఐ కరుణాకర్, బీఎస్ ఎఫ్ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా ఘర్ వాపస్

- 'చేయి' కలుపుతున్న మాజీ కాంగ్రెస్ నేతలు
- సొంతగూటికి చేరుతున్న సీనియర్లు
- కాంగ్రెస్‌లోకి.. కొనసాగుతున్న చేరికల పరంపర



**నవతెలంగాణ - హుజూరాబాద్ టౌన్ :**

హుజూరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజుకు రోజుకు ఆదరణ పెరిగుతూనే ఉంది. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకుల చేరికల పరంపర కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచి బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పని చేసి వివిధ కారణాలతో కాంగ్రెస్‌ను వదిలి వేరే పార్టీలలో చేరిన సీనియర్ నాయకుల నుంచి మొదలుకొని కార్యకర్తలు సైతం అయా పార్టీలకు బై బై చెప్పి మళ్లీ కాంగ్రెస్ కండువాను కప్పుకుంటున్నారు. కొంత మంది స్థానిక నాయకుల పద్ధతులు నచ్చక ఇన్నాళ్లు స్తబ్దుగా ఉన్న నాయకులు సైతం ఉత్సాహంగా పార్టీలోకి తిరిగి యాక్టివ్‌గా పని చేస్తున్నారు.

**సొంత గూటికి చేరుతున్న సీనియర్లు**

హుజూరాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో పని చేసి వివిధ పదవులు అనుభవించిన నేతలు కొన్ని కారణాల వల్ల పార్టీని విడిచివెళ్లి మరో పార్టీలో చేరిన సీనియర్లలంతా తిరిగి సొంతగూటికి చేరుతున్నారు. గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేరే పార్టీలకు వలస వెళ్లడంతో క్యాడర్‌కు సరైన నాయకత్వం కరువైంది. దీంతో కాంగ్రెస్ కార్యక్రమాలు అంతంతా మాత్రంగానే ఉండేవి. రాష్ట్ర నాయకత్వం మార్పుతో ఊపందుకున్న కాంగ్రెస్ పార్టీ.. వొడితల ప్రణవ్‌ను అభ్యర్థిగా ప్రకటించడంతో ఉరుకలేస్తున్నది. మళ్లీ కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో పాత వైభవం పుంజుకుంటోంది. పార్టీ నియోజకవర్గ ఇంచార్జీగా పని చేసిన కేతిరి సుదర్శన్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన నాటి నుంచి నియోజకవర్గంలో కాంగ్రెస్ మనుగడ రోజు రోజుకు క్షీణిస్తూ వచ్చింది. ఆ తర్వాత పలువురు నాయకులు పార్టీ పగ్గాలు చేపట్టినప్పటికీ పార్టీకి అనుకున్నంత స్థాయి గుర్తింపు లేకపోయింది. ఉప ఎన్నికల సమయంలో బల్మూరి వెంకట్‌ను అభ్యర్థిగా ప్రకటించగా పార్టీ బలోపేతం కోసం కృషి చేశాడు. అయితే స్థానికేతరుడు కావడంతో స్థానిక నాయకుల మద్దతు దక్కలేదు. రాష్ట్ర నాయకత్వం ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఖచ్చితంగా సీటు గెలువాలనే ఆలోచనతో వొడితల ప్రణవ్‌ను రంగంలోకి దింపింది.

**వెల్లువెత్తుతున్న అభిమానం...**

యువనాయకుడు ప్రణవ్ రాకతో నియోజవర్గంలో కాంగ్రెస్‌కు జోష్ వచ్చింది. యువత స్వచ్ఛంధంగా ప్రణవ్‌కు మద్దతుగా భారీ సంఖ్యలో తరలివచ్చి ఆయన నడుస్తామంటూ అభయం ఇస్తూ కాంగ్రెస్‌లో చేరుతున్నారు. వొడితల రాజేశ్వర్‌రావు మీద అభిమానంతో గ్రామాల్లోని పెద్ద మనుషులు గత స్మృతులను గుర్తు తెచ్చుకుంటూ తమ మద్దతును ప్రణవ్‌కు ప్రకటించారు. అంతేకాకుండా యువతను సైతం కాంగ్రెస్ పార్టీలో చేరే విధంగా ప్రేరేపిస్తున్నారు. దీంతో నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లిన ప్రణవ్ పేరు.. కాంగ్రెస్ జోరు మస్తుగా కన్పిస్తున్నది. ఎవ్వరిని అడిగిన ఈ సారి చెయ్యికే చేయ్యందిస్తాం అంటూ చెబుతుండడంతో ఇతర పార్టీల నాయకులు అందోళనకు గురవుతున్నారు. ఒక్కసారిగా వెల్లువెత్తిన అభిమానంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ దూసుకుపోతోంది.

# మూడోసారి భంగపాటు తప్పదు

- 60గ్యారంటీలు ఇచ్చినా కాంగ్రెస్‌ను నమ్మరు.
- సంక్షేమంలో తెలంగాణ నంబర్ వన్...
- ప్రజలందరూ గులాబీ పార్టీ వైపే
- ప్రచారంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**నవతెలంగాణ - సుల్తానాబాద్ రూరల్ :** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మూడోసారి భంగపాటు తప్పదని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రజలు మరోసారి నమ్మి ఓట్లు వేస్తారన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని, పెద్దపల్లిలో సైతం గులాబీ జెండా ఎగురుతుందన్నారు. వారంటీ లేని పార్టీ ఆరు గ్యారెంటీలు ఇచ్చినా, 60గ్యారంటీలు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోని తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని, ప్రపంచంలో ఎక్కడా కూడా కేసీఆర్ అందిస్తున్న పథకాలు లేవన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, బీసీబంధు, మైనార్టీ బందు, కెసిఆర్ కిట్టు, జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ అంటివి ఒక్కటి కూడా కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ప్రజలు అండగా నిలవాలని అభ్యర్థించారు. ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే వెంట జిల్లా రైతు సమితి కో ఆర్డినేటర్ పాల రామారావు,ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు , మార్కెట్ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావు , రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజ మల్లయ్య ,వైస్ ఎంపీపీ కోట స్వప్న రాంరెడ్డి, పిఎసిఎస్ ఛైర్మెన్ జూపల్లి సందీప్ రావు,రైతు సమితి జిల్లా డైరెక్టర్ కాసర్ల అనంత రెడ్డి,మాజీ ఎంపీపీ డాక్టర్ ఐల రమేష్,కన్వీనర్లు దీకొండ భూమేష్, మైలారం నారాయణ,బీసీ సెల్ కన్వీనర్ గరగంటి కుమార్ బాబు,సూర శ్యామ్, పల్లా సురేష్,సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సుజాత - రమేష్ గౌడ్ ,సర్పంచ్ విజేందర్,ఎంపీటీసీ శీలం శంకర్ , గ్రామ శాఖ అధ్యక్షుడు బూర్గు వీరన్న రైతు సమితి గ్రామ కో ఆర్డినేటర్ వెంకట రమణారావు, మాజీ సర్పంచ్ లు ప్రకాష్ రావు, పద్మారావు, శంకరమ్మ ,నాయకులు పొన్నం సంపత్, క్యాదాసి సంజీవ్,కోటగిరి అనిల్, సతీష్, రాకేష్, ఐలవేణి రమేష్, క్యాదాసి రాజు, దాసరి సంపత్, తాండ్ర ప్రవీణ్, కోటగిరి రాజయ్య, కళ్యాణ్, మధు, రఘు, రంజిత్ ,మండల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు,భారత రాష్ట్ర సమితి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహారావు**

**నవతెలంగాణ - కోనరావుపేట :**

దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే అత్యధిక వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణ అని ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు. గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ-రాఘవ రెడ్డి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డిలతో కలిసి కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి, గొల్లపల్లి(నిమ్మపల్లి), వెంకట్రావు పేట, ఎగ్లాస్ పూర్, శివంగాలపల్లితో పాటు కోనరావుపేట మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీ నరసింహా రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనపై ప్రజలకు పూర్తి నమ్మకం, విశ్వాసం ఉందని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూస్తున్న ప్రజలు మళ్లీ ఒకసారి కారు గుర్తుపై ఓటేస్తారనే నమ్మకం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత బిడ్డగా ముందుకు వస్తున్నానని, ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే కోనరావుపేట మండలాన్ని ఊహించని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని, పోడు భూముల సమస్యలు, ఎక్ సాల్ పట్టా, మిగతా అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఎంపీపీ చంద్రయ్య గౌడ్, మార్క్ ఫెడ్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్, ప్యాక్స్ చైర్మన్ రామ్మోహన్ రావు.సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మాజీ ఎంపిపి మ్యాకల రజని, మండల మహిళ విభాగం అధ్యక్షురాలు సంధ్య, యువజన విభాగం అధ్యక్షుడు జీవన్ గౌడ్ పాల్గొన్నారు.

**పలు సంఘాల సభ్యులు ఏకగ్రీవ తీర్మానం**

నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావుకే ఉంటుందని గొల్లపల్లి(నిమ్మపల్లి) గ్రామస్తులతోపాటు వెంకట్రావుపేట గ్రామంలోని వద్దుల సంఘం, వికలాంగుల సంఘం, గ్రామాభివద్ధి కమిటీ, రజక సంఘాలతో పలు కుల సంఘాల సభ్యులు తీర్మానం చేశారు. అనంతరం తీర్మానం చేసిన సంఘం సబ్యులకు చల్మెడ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గనులపై ప్రచారం కుదరదు

- గేట్ మీటింగ్‌లకు నో.. చెప్పిన సింగరేణి
- కార్మికుల సమయం వృథాతో ఉత్పత్తి తగ్గే ప్రమాదం
- ఇప్పటికే నిబంధనల జారీ
- ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులకు ఉత్తర్వులు

నవతెలంగాణ, కోల్‌సిటీ, యైటింక్లైన్ కాలనీ:
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకుంది. ఎన్నికల్లో బరిలో ఉన్న అభ్యర్థులు ఇప్పటికే ప్రచారం మొదలు పెట్టారు. కోల్‌బెల్ట్ ప్రభావం ఉన్న ప్రాంతంలో గతంలో ఎమ్మెల్యే అభ్యర్థులు, నాయకులు గనులపైకి వచ్చి గేట్ మీటింగ్‌లు పెట్టి ప్రచారాన్ని కొనసాగించేవారు. కానీ ఈసారి గనులపై ప్రచారం కుదరదు అని సింగరేణి సంస్థ ఆదేశాలు జారీ చేసింది. కార్మికులు అంతా మీటింగ్‌లకు హాజరుకావడం వల్ల గనుల్లో బొగ్గు ఉత్పత్తి తగ్గే ప్రమాదంఉందని యాజమాన్యం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎన్నికల నియమావళిని అనుసరించి సంస్థకు సంబంధించిన కార్యాలయాలు, గనులు, స్టోర్లు, ఇతర ప్రదేశాల్లో ప్రచారాన్ని అనుమతించరాదని స్థానిక అధికారులకు మేనేజ్‌మెంట్ ఆర్డరు వేసింది. ఈ ఉత్తర్వుల మేరకు ఉన్నతాధికారులు ఇప్పటికే ఈ సమాచారాన్ని అధికారులు, కార్మికులకు చేరవేశారు. సింగరేణి వ్యాప్తంగా 42 వేల మంది కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలైన వరంగల్, కరీంనగర్, భద్రాచలం, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లిలో బొగ్గు గనులు విస్తరించి ఉండగా 25 సీట్లపై సింగరేణి కార్మికుల ప్రభావం ఉంటుంది. ఈ నేపథ్యంలో పార్టీల నాయకులు రిటర్నింగ్ అధికారి అనుమతి తీసుకుంటే గేట్ బయటే వారికి కార్మికులకు కలిసే అవకాశం ఉంది.


గేట్ మీటింగ్‌లో పాల్గొన్న కార్మికులు(ఫైల్)

**పోటీ చేస్తే ఉద్యోగం వదులుకోవాల్సిందే..**

రాజకీయాల్లో ఆసక్తి ఉండి ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే కార్మికులు, ఉద్యోగులు సింగరేణి కంపెనీ స్టాండింగ్ ఆర్డర్ ప్రకారం వారి ఉద్యోగానికి రాజీనామా చేయాలి. ఆ తర్వాతే ఎన్నికల బరిలో ఉండాలని సింగరేణి విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉద్యోగం, రాజకీయం రెండూ కుదరవని వెల్లడించింది. ఉద్యోగులు నిష్పక్షపాతంగా ఉండాలని ఏ రాజకీయ పార్టీలకు ప్రచారం చేయకూడదని ఆదేశించింది. ఈ మేరకు సింగరేణి భద్రతా విభాగం నిఘా ఉందని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు సంస్థ దృష్టికి వస్తే వారిపై అధికారిక చర్యలు ఉంటాయని ఆ ఆదేశాల్లో వివరించింది.

### నిషేధాజ్ఞలు కొనసాగుతున్నాయి

**ఎల్‌వీ సూర్యనారాయణ, జీఎం,ఆర్జీ-2 ఏరియా**



సింగరేణి మైన్లపై ఎన్నికల ప్రచారం చేయకుండా సంస్థ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు నిషేధాజ్ఞలు కొనసాగుతున్నాయి. దీనిపై ఇప్పటికే కార్మికులు, ఉద్యోగులకు సూచనలు జారీ చేశాం. పత్రిక ప్రకటనల ద్వారా అవగాహన కల్పించాం. నిబంధనలకనుగుణంగా కార్మికులెవరూ రాజకీయ సమావేశాలకు హాజరుకావడం లేదు. ప్రచారానికి సంబంధించిన ఏఅంశం ఉన్నా గేటు బయటే తప్ప లోనికి అనుమతించేది లేదు.

### కార్మికుల హక్కులను కాలరాసే నిర్ణయం

**తుమ్మల రాజారెడ్డి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు**




గేట్ మీటింగ్‌లను సంస్థ ఎత్తివేయడం కార్మికుల హక్కులను కాలరాయడం లాంటి చర్యగా పరిగణించాలి. ప్రచారాల సమయంలో కార్మికులు వారి సమస్యలను చెప్పుకునేందుకు ఇది ఒక వేదికగా ఉపయోగపడేది. సంస్థ తీసుకున్న నిర్ణయం కారణంగా నాయకులు, సంఘాలు కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపే ఓ మార్గంగా మూసుకుపోయినట్లే. ఈ నిర్ణయం విషయంలో యాజమాన్యం పునరాలోచించుకోవాలి.

## కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్



మండలంలోని కొదురుపాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ దేవరనేని సాగర రావు మరికొంత మందితో మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా సాగర్‌రావుకు మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సాగర్ రావు తో పాటు వార్డు సభ్యులు మారుమళ్ళ చంద్రయ్య, దేవరనేని సురేందర్‌రావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దేవరనేని భాస్కరరావు, తదితరులు పార్టీలో చేరారు.

## కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్


ప్రచారం నిర్వహిస్తున్న పావని

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు సతీమణి పావని తన భర్తకు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేసి ఓట్లు అభ్యర్థించారు.గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వివరిస్తూ ఈనెల 30న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.

## నేత్రదాత పచ్చిక రవీందర్ రెడ్డి సంస్మరణ సభ

నవతెలంగాణ-ఓదెల:



ఓదెల మండలంలోని భీమరపల్లి గ్రామంలో శనివారం రోజున సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ భీష్మాచారి నేత్రదాత పచ్చిక రవీందర్ రెడ్డి సంస్మరణ సభను నిర్వహించారు.ఈ సందర్భంగా వచ్చిన బంధు మిత్రులకు అవయవ శరీర దానంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాగిణి రవీందర్ రెడ్డి, క్యాతం మల్లేశం, బి.సంతోష్, యన్.నిఖిల్, అల్లం సతీష్,రామ్‌రెడ్డి కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మంథని



నామినేషన్ దాఖలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

తెలంగాణ కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శనివారం మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆర్డీవో హనుమా నాయక్‌కు నామినేషన్ దాఖలు అందచేశారు. ముందుగా మంథని మండలంలోని కన్నాల గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో,మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీధర్‌బాబు మంథని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

నవతెలంగాణ-మంథని



మంథని మండల లోని పలు గ్రామా లకు చెందిన వివిధ పార్టీల నాయకులు,ధర్మారం గ్రామా నికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, మున్నూరు కాపు సంఘం నాయకులు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## పవర్ లేదనేటోళ్లకు... పైసలెక్కడివని ఆలోచన చేయాలే

**కార్నర్ మీటింగ్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**

నవతెలంగాణ-మంథని



మన ఓట్లతో ఐదేండ్లు ఎమ్మెల్యేగా ఉండి మా ప్రభుత్వం లేదు మాకు పవర్ లేదన్నోళ్లకు ఎన్నికలు రాగానే పైసలు ఎక్కడినుంచి వచ్చాయని ప్రజలు ఆలోచన చేయాలని బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్‌పేట, గొల్లగూడెంలలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లలో మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు.ఐదేండ్లు ఏ పని చేయకుండా ప్రజలు సమస్యలు చెప్పుకుంటే మా ప్రభుత్వం లేదని చెప్పారని, అలాంటి వాళ్లు ఎన్నికలు వస్తున్నాయని కమ్యూనిటీ హాల్‌లకు నిధులు వెచ్చించడం మభ్యపెట్టడం కాదా అని అన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా జెడ్పీ చైర్మన్‌గా తాను, సర్పంచ్‌గా మున్సిపల్ చైర్ పర్సన్‌గా తన భార్య ఎంతో అభివృద్ధి చేశామన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజలను ఆగం చేస్తుందని,కాంగ్రెస్‌కు ఓటు వేశానని ఓ వ్యక్తి తన వేలును నరుక్కున్న సంఘటనను ఆయన ఈసందర్భంగా గుర్తు చేశారు.ఈ నెల 7న మంథనిలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ అధినేత,సీఎం కేసీఆర్ బహిరంగ సభకు ప్రతి ఒక్కరు తరలిరావచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు,

## మృతుల కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-మంథని

మంథని మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన రొడ్డ ఆదర్శ్, ఎక్లాస్ పూర్ గ్రామంలో జెట్టి కనకయ్యలు మృతి చెందగా వారి కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ పరామర్శించారు.

### ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-మంథని



మంథని మండలంలోని గాజులపల్లి గ్రామానికి చెందిన రొడ్డ ఆదర్శ్ (21) గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఆదర్శ్ శుక్రవారం రాత్రి ఇంటిలో నుంచి బయ టకు వెళ్లాడన్నారు. తెల్లవారుజామున చెట్టుకు ఉరి వేసు కున్నట్లు తెలిసిం దన్నారు. తమ కొడుకు ఆత్మహత్య చేసుకునే అంత పిరికి వాడు కాదని,తమ కుమారుడు మృతిపై అనుమానాలు ఉన్నాయని, మృతుని తండ్రి లింగయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## నాణ్యత లేకుండా ప్రాజెక్టు నిర్మాణం

**కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి**

నవతెలంగాణ-మంథని



మహదేవ్‌పూర్ మండలంలోని మేడిగడ్డ ప్రాజెక్టును బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి,ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, కె.లక్ష్మణ్, దుబ్బాక ఎమ్మెల్యే ఎం,రఘునందన్ రావు, సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ మేడిగడ్డపై గజేంద్ర సింగ్ షెకావత్‌కు ఉత్తరం రాయడం జరిగిందని, వెంటనే స్పందించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ నిపుణుల బృందాన్ని పంపించారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం కమిషన్లకు కక్కుర్తి పడి, నాణ్యత లేకుండా ఇలా ప్రాజెక్టులను నిర్మించి లక్షల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని ఆయన ఆరో పించారు. ఈకా ర్యక్రమంలో భూపాలపల్లి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి, మంథని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల సునీల్ రెడ్డిలు పాల్గొన్నారు.

## మేడిపల్లి సత్యం ప్రచారం



మాట్లాడుతున్న మేడిపల్లి సత్యం

నవతెలంగాణ- చొప్పదండి

మండలంలోని కోనేరుపల్లె, రుక్మాపూర్, కొలిమికుంట, సాంబయ్యపల్లె, గుమ్లాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం ప్రచారం శనివారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారంటీలను వివరించారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి, మాజీ ఎంపీటీసీ ముద్దసాని రంగన్న పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ జడ్పీటీసీ



వీరేశలింగను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-జమ్మికుంట

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి జమ్మికుంట మండల మాజీ జడ్పీటీసీ అరుకాల వీరేశలింగం కాంగ్రెస్‌లో చేరారు. ఈనెల3న హైదరాబాద్‌లో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వొడితెల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శనివారం జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, పార్టీ మండలం అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోలుగూరి సదయ్య సన్మానించారు.

## ఎల్‌ఎండి రిజర్వాయర్‌లో మృతదేహం లభ్యం

నవతెలంగాణ-తిమ్మాపూర్

మండలంలోని లోయర్ మానేరు డ్యామ్ రిజర్వాయర్‌లో మహిళా మృతదేహం లభించినట్లు ఎల్‌ఎండి పోలీసులు తెలిపారు. వారి వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన పిన్న లలిత (60) కొద్ది రోజులుగా కనిపించడం లేదని జయపూర్ పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. దీంతో జైపూర్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. శనివారం మధ్యాహ్నం మానేరు రిజర్వాయర్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం కావడంతో ఎల్‌ఎండి పోలీసులు అక్కడ చేరుకొని పిన్న లలితగా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా న్యాయసేవాధికార సంస్థ జడ్జి

**నవతెలంగాణ - గన్నేరువారం** :మండల కేంద్రం రైతు వేదిక కార్యాలయంలో రైతులకు వ్యవసాయానికి సంబంధించిన భూ సమస్యలు, విత్తనాలు కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతుల హక్కులపై జిల్లా సివిల్ జడ్జ్ అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ చట్టంలో నిర్దేశించిన సాధారణ పౌరునికి ఉన్న న్యాయ హక్కులు ,విధులు, సివిల్, క్రిమినల్ కేసులు, చట్టాలపై అవగాహన కల్పించారు. రైతువేదికలో బుధవారం, శనివారం రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వడానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా నియమించిన అధికారులు అందుబాటులో ఉంటారని, వారి సేవలను వినియోగించుకోవాలని కోరారు. మండల తహసీల్దార్ బిక్షపతి, మండల వ్యవసాయాధికారి కిరణ్మయి, ఏపీవో లావణ్య, ఏఈఇవో అనూష, కీర్తి, అర్చన, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ప్యానల్ అడ్వకేట్ మహేష్, శ్రీనివాస్, పీఎల్‌వీ సదానందం పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటేయండి

### చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

నవతెలంగాణ-గంగాధర

నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకెరవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లిలోని తన నివాస కార్యాలయంలో కాసారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులకు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, సర్పంచులు



కండువాలు కప్పి పార్టీలో చేర్చుకుంటున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

వేముల దామోధర్, మడ్లపల్లి గంగాధర్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ సాగి మహిపాల్‌రావు, బీఆర్ఎస్ మండల నాయకులు అట్ల శేఖర్‌రెడ్డి, రేండ్ల శ్రీనివాస్, దూలం శంకర్‌గౌడ్, గడ్డం స్వామి పాల్గొన్నారు.

**మధురానగర్‌లో ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం**

మధురానగర్ చౌరస్తాలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తనయుడు సుంకె దీక్షిత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ ప్రచారం కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ జిల్లా కోఆర్డినేటర్ ద్యావ మధుసూదన్‌రెడ్డి, యూత్ నాయకులు పెంచాల చందు, సురేశ్, బందారపు అజయ్, అఖిల్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

### మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి

నవతెలంగాణ-హుజురాబాద్

రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని హుజురాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాల కోఆర్డినేటర్ ఇనుగాల పెద్దిరెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్‌లో విలేకర్లతో మాట్లాడారు. తొమ్మిదేండ్ల పాలనలో సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. 40 ఏండ్ల నుంచి హుజూరాబాద్ గడ్డ మీద కాంగ్రెస్ గెలిచి బట్ట కట్టలేదని, ఎప్పుడో కాంగ్రెస్‌ను హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి

పూర్తిగా మరిచిపోయారని ఆయన పేర్కొన్నారు. బిజెపికి అన్ని సర్వేలు రాష్ట్రంలో మూడు నుంచి నాలుగు సీట్ల కంటే ఎక్కువ రావని తేల్చి చెపుతుండగా అదే సర్వేలు బీఆర్ఎస్‌కు 70 నుంచి 80 సీట్లు వస్తాయని స్పష్టం చేస్తున్నాయని అన్నారు. సంక్షేమానికి కట్టుబడి ఉన్న బీఆర్ఎస్‌కు అండగా ఉండాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గంగ రాధిక వైస్ చైర్పర్సన్ కొలిపాక నిర్మల, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు వర్ధిని రవీందర్‌రావు, రావుల రాజలింగారెడ్డి, కౌన్సిలర్లు లావణ్య, ఉమాదేవి, రమాదేవి, శ్రీనివాసగౌడ్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కరీంనగర్‌ను పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు కృషి

### మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ-కరీంనగర్

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, అభివృద్ధిని చూసి పెద్దఎత్తున పార్టీలో చేరుతున్నారని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. పెయింటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మ్యక రమాకాంత్‌తో సహా వంద మంది యువకులు మంత్రి గంగుల సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువతకు మంత్రి గంగుల కమలాకర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పెద్దఎత్తున గులాబీ గూటికి చేరిన యువత భవిష్యత్తు, బాధ్యత తనదేనని వారికి అభయం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి గంగుల కమలాకర్

ఇచ్చారు. హైదరాబాద్ తర్వాత కరీంనగర్‌ను రెండో నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నగరం రాత్రిపూట జిగేల్ మం టుందని, కరీంనగర్‌ను పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామని చెప్పారు. కేసీఆర్ ఆలోచన అంతా తెలంగాణ అభివృద్ధి అని, దేశానికి అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ అభివృద్ధి చెందిందని అన్నారు. ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, మంత్రి కేటీఆర్ సహకారంతో హైదరాబాద్‌కు పెద్దఎత్తున విదేశీ కంపెనీలు తరలి వస్తున్నాయని అన్నారు. నాగుల మల్యాల సర్పంచ్ నాయిని ప్రసాద్, ఎంపీటీసీ కొమ్ము హేమ లత రవి కిరణ్, ఆర్పీఏ మెంబర్ తోట శ్రీపతి, గ్రామశాఖ అధ్యక్షుడు చట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

### సీపీఐ(ఎం) జోన్ కార్యదర్శి సుంకరి సంపత్ డిమాండ్

నవతెలంగాణ-తిమ్మాపూర్

వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీపీఐ(ఎం) జోన్ కార్యదర్శి సుంకరి సంపత్ డిమాండ్ చేశారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 25 రోజుల నుంచి వరి కోసి రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో ఆరబోశారని, కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో దళారులకు ధాన్యం అమ్ముకుని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణంలో మార్పుల వలన వర్షాలు పడే అవకాశం ఉందని, వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సివిల్ సప్లై అధికారుల ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాతంగి శంకర్, సీపీఐ(ఎం) తిమ్మాపూర్ నాయకులు మాతంగి రాయమల్లు, కసాడి పవన్, గోరేమియా, మాతంగి రాజయ్య, వేల్పుల మల్లయ్య ,మ్యాదరవేని సారవ్వ, ఎల్లవ్వ పాల్గొన్నారు.



వడ్లను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు



విద్యార్థినులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేస్తున్న ప్రిన్సిపాల్

## వ్యాసరచన పోటీలో సీఓఈ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - తిమ్మాపూర్

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ 8వ డివిజన్‌లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రంలో టాటా బిల్డింగ్ ఇండియా సంస్థ వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో సీనియర్ విభాగంలో సిఓఈ విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్టు కళాశాల ప్రిన్సిపాల్ దేవేందర్‌రెడ్డి తెలిపారు. ఈ పోటీలలో స్వప్న కుమారి ప్రథమ స్థానం, ప్రణవ శ్రీ ద్వితీయ స్థానం, అనన్య తృతీయ స్థానంలో నిలిచినట్టు చెప్పారు. పాఠశాల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు టాటా సంస్థకు చెందిన కిరణ్, శ్రీధర్, మనోజులు సర్టిఫికెట్స్ గోల్డ్, సిల్వర్ బ్రాంజ్ మెడల్స్ అందజేశారు.

c m y k

నవతెలంగాణ
కరీంనగర్
ఆదివారం | నవంబర్ 05, 2023 | www.navatelangana.com


# కార్మికులతో మంత్రి గంగుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ - కరీంనగర్

రానున్న ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తామని బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం కరీంనగర్‌లోని స్థానిక పద్మనాయక కళ్యాణ మండపంలో బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మంత్రి గంగుల కమలాకర్‌ని భారీ గజమాలతో సత్కరించారు. రానున్న ఎన్నికల్లో మంత్రి గంగులకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కార్మికులు సమిష్టి కృషితో ముందుకు వెళ్లాలని, కార్మికులు లేబర్ యాక్టు ప్రకారం విధిగా బీమా చేయించుకోవాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, అభివృద్ధికి పాటుపడుతానని, సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. స్వార్థ రాజకీయాల కోసం బీజేపీ, కాంగ్రెస్ ఒకటవుతున్నాయని, కేసీఆర్ ను ఓడించేందుకు కుట్ర పన్నుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో రూప్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, ఆకుల మల్లేశం, రాఘవులు తదితరులున్నారు.

## ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### హుజూరాబాద్ రూరల్ సీఐ బి.సంతోష్ కుమార్



నవతెలంగాణ - శంకరపట్నం

ఎలక్షన్ కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హుజూరాబాద్ రూరల్ సీఐ బి సంతోష్ కుమార్, కేశవపట్నం ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం శంకరపట్నం మండల పరిధిలోని మెట్టుపల్లి, లింగాపూర్ గ్రామాల్లో పర్యటించి మాట్లాడారు. ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, లేదా ఎన్నికల అధికారులకు గాని ఎఫ్ఎస్‌టి టీం అధికారికి, యాప్ ద్వారా లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సీఐ సూచించినారు.

## సేవ చేయడాకే రాజకీయాల్లోకి వచ్చా

### బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్ రెడ్డి

నవతెలంగాణ - జమ్మికుంట

తాను రాజకీయాల్లోకి వచ్చిందే ప్రజలకు సేవచేసేందుకని హుజురాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శనివారం జమ్మికుంటలోని నాగారం, నగరం, వావిలాల, పాపక్కపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన ప్రచారం నిర్వహించి మాట్లాడారు. జమ్మికుంట జెడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్ బిజెపికి కోట్ల రూపాయలకు అమ్ముడుపోయాడని ఆరోపించారు. డబ్బులకు అమ్ముడుపోయిన నాయకుడు మీకు ఏ విధంగా సహాయపడతాడు మీరే ఆలోచించుకోవాలన్నారు. అలాంటి నాయకులు ప్రచారం కోసం ఊర్లలోకి వస్తే చీపుర్లు తిరిగేయాలని అన్నారు. కార్యక్రమాల్లో కేడీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు పింగళి రమేష్, వైస్ ఎంపీపీ పొలసాని తిరుపతిరావు, నాగారం సర్పంచ్ రాజ్ కుమార్, ఎంపీటీసీ తిరుపతి, నగురం సర్పంచ్ సుజాత రాజేశ్వర్‌రావు, లింగారావ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ - రామడుగు



స్థానికుడైన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. దేశరాజుపల్లి, వెలిచాల, కొక్కెరకుంట, వన్నారం, కుర్మపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే సతీమణి దీవెన కుమార్తెతో కలిసి మండల కేంద్రంతో పాటు కుర్మపల్లి గ్రామంలో గడప గడపకు తిరుగుతూ మహిళలకు బొట్టు పెడుతూ, కారు గుర్తుకే ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వొంటెల మురళీకృష్ణారెడ్డి, ఎంపీపీ కలిగేటి కవితాలక్ష్మణ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు సన్మానం



నవతెలంగాణ - తిమ్మాపూర్

తెలంగాణ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను గడప గడపకు తీసుకెళ్లి ఆ వివరాలను యాప్‌లో డేటా ఎంట్రీ చేయడంలో ముందున్నవారిని కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి క్రిస్టోఫర్ తిలక్ శాలువాతో ఘనంగా సన్మానించారు. మానకొండూర్ నియోజకవర్గంలో ముగ్గురు కాంగ్రెస్ నాయకులు సింగం శ్రీనివాస్ గౌడ్, దోనే వేంకటేశ్వర రావు, తోర్తి అరవిందను అభినందించి శాలువాలతో సన్మానించారు. జిల్లా కార్యదర్శి మామిడి అనిల్, చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## చొప్పదండి అభివృద్ధిపై బీఆర్ఎస్, బీజేపీ చర్చకు రావాలి

### కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్

నవతెలంగాణ - గంగాధర



మాట్లాడుతున్న ఆంజనేయులుగౌడ్

చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు ఏం చేశారో ప్రజలకు చెప్పేందుకు చర్చకు రావాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులుగౌడ్ సవాల్ విసిరారు. గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన ప్రస్తుత బీజేపీ అభ్యర్థి బొడిగె శోభ, 2018లో ఎమ్మెల్యేగా గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ చొప్పదండి నియోజకవర్గంలో ఎన్ని కోట్ల అభివృద్ధి చేపట్టారో, ప్రజలకు ఏం చేశారో చూపాలని డిమాండ్ చేశారు. చొప్పదండి నియోజక వర్గంలో రెండు సార్లు పోటీ చేసి ఓడిన నియోజక వర్గ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ ప్రజలు, రైతుల పక్షాన మేడిపల్లి సత్యం నిలిచారని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, నాయకులు కోల ప్రభాకర్, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కర్ణాకర్, తాళ్ల శ్రీనివాస్, సుదర్శన్, అంజయ్య, మల్లేశం, లక్ష్మణ పాల్గొన్నారు.

## తిరుణహరి ప్రతిమకు డాక్టరేట్

నవతెలంగాణ -హుజురాబాద్ రూరల్



రాజస్థాన్ రాష్ట్రంలోని ప్రసిద్ధ మేవార్ యూనివర్సిటీ నుండి హన్మకొండ జిల్లా ఓగులాపూర్‌లోని కేర్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్, హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామవాసి తిరుణహరి ప్రతిమకు ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. తిరుణహరి ప్రతిమ సమర్పించిన పరిశోధనా వ్యాసం 'డిజైన్, డెవలప్‌మెంట్ అండ్ స్క్రీనింగ్ ఫర్ పాసిబిల్ ఫార్మకలాజికల్ ఆక్టివిటీస్ ఆఫ్ నావెల్ నైట్రోజన్ అండ్ ఆక్సిజన్ కంటెయినింగ్ హెటెరో సైక్లిక్ కాంపౌండ్స్' అనే అంశంపై యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ టి. రామమోహన్ రెడ్డి పర్యవేక్షణలో 2023లో థీసిస్ సమర్పించారు. ఇందుకు ఈ నెల 3న డాక్టరేట్(పి.హెచ్.డి) అవార్డు లభించింది. తిరుణహరి ప్రతిమ డాక్టరేట్ అవార్డు అందుకున్న సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ పెద్దెల్లి సురేష్‌తో పాటు పలువురు శుక్రవారం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరగా శనివారం చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవి శంకర్ మళ్లీ బీఆర్ఎస్ లోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తనయుడి గెలుపు కోసం తల్లి ప్రచారం..

### గడప గడపకు వొడితల పద్మశ్రీ



నవతెలంగాణ - హుజూరాబాద్ : పట్టణంలో శనివారం హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు తల్లి పద్మశ్రీ 5, 19, 27, 28,29 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... హుజూరాబాద్‌తో తమ కుటుంబానికి విడదీయలేని అనుబంధం ఉందని, ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం పాటుపడుతున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రణవ్ ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజల వివరిస్తూ ఆమె ప్రచారాన్ని కొనసాగించారు.

## రెండోరోజు 4 నామినేషన్లు

నవతెలంగాణ - కరీంనగర్/హుజూరాబాద్



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణలో భాగంగా రెండో రోజు శనివారం కరీంనగర్, హుజూరాబాద్ నియోజక వర్గాలలో నాలుగు నామినేషన్లు వచ్చినట్టు రిటర్నింగ్ అధికారులు తెలిపారు. కరీంనగర్ నియోజక వర్గం నుంచి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున నర్మద తోటపల్లి తన నామినేషన్ దాఖలు చేయగా, హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి సిలివేరు రాజయ్య స్వతంత్ర్య అభ్యర్థిగా, పైడిపల్లి అంజయ్య ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ నుంచి ఒకటి, స్వతంత్ర్య అభ్యర్థిగా ఒకటి మొత్తం రెండు నామినేషన్లు సమర్పించారని ఆర్ఓ లు తెలిపారు. మానకొండూర్, చొప్పదండిలో ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదని, కరీంనగర్ నుంచి 1, హుజూరాబాద్ నుంచి 3 మొత్తం 4 నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు.



సైదాపూర్‌లో..

నవతెలంగాణ - సైదాపూర్

మండలంలోని అమ్మనగుర్తి గ్రామంలో పలువురు హనుమకొండ జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్, మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ కొత్త తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి చెలిమెల రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండా గణేష్, నాయకులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో సుంకె రవిశంకర్ ప్రచారం

నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవి శంకర్ అన్నారు. మున్సిపాలిటీలోని 4, 5, 6 వార్డుల్లో శనివారం రాత్రి ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల్లో 20 కోట్లతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి, 120 కోట్లతో పనులు చేపట్టినట్టు చెప్పారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

## బీజేపీలో చేరిన జమ్మికుంట జెడ్పీటీసీ

నవతెలంగాణ - జమ్మికుంట

తెలంగాణ ఉద్యమకారుడు, జమ్మికుంట జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. హనుమకొండ మాజీ ఎమ్మెల్యే ధర్మారావు సమక్షంలో శనివారం చేరారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ద్రోహి పాడి కౌశిక్‌రెడ్డికి టికెట్ ఇచ్చినందుకు నిరసనగా పార్టీ మారినట్టు తెలిపారు.

## మద్యం స్వాధీనం



నవతెలంగాణ - సైదాపూర్

మండలంలోని జాగిరిపల్లి గ్రామ శివారులో పెట్రోలింగ్ బైక్‌పై వెళ్తున్న ఎల్లంపల్లి గ్రామానికి చెందిన మేడబోయిన రాజయ్య వద్ద మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు. అతన్ని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్టు చెప్పారు.

## కాంగ్రెస్ మానకొండూర్ ఎన్నికల ఇన్‌చార్జిగా దేశరాజ్ అనిల్

నవతెలంగాణ - గన్నేరువరం



మండల కేంద్రానికి చెందిన దేశరాజ్ అనిల్‌ను మానకొండూర్ కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమితుయ్యారు. తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు బల్మూరి వెంకట్‌కు ధన్యవాదాలు తెలిపారు.

నవతెలంగాణ
6
పెద్దపల్లి
ఆదివారం | నవంబర్ 05, 2023 | www.navatelangana.com

# సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

- యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ

**నవతెలంగాణ-గోదావరిఖని:** సింగరేణిలో పని చేస్తున్న 32వేల మంది కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని టీఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ సింగరేణి మల్టీపుల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని జీడీకే-2ఎ గని క్యాంటీన్ కాంట్రాక్ట్ కార్మికులు యూని యన్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన యూనియన్ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరంపెద్దపల్లి సత్యనారాయణ, టీఎన్‌టీయూసీపెద్దపల్లి పార్లమెంటరీ అధ్యక్షుడు సల్ల రవీందర్, సింగరేణి మల్టీపుల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగే రాజు మాట్లాడారు. గత పది సంవత్సరాల క్రితం కోల్ ఇండియాలో 2013లో హైపవర్ కమిటీ వేతనాలు అగ్రిమెంట్ అయినప్పటికీ హైపర్ కమిటీ వేతనాలను సింగరేణిలో అమలు చేయడంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యజమాన్యం విఫలం అయ్యాయని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు చిటికెల రాజలింగు, కలకోట వెంకటేష్, పెద్దపల్లి రమేష్, ఎం.మనో హర్, శ్రీలత, మెరుగు అంజి, తరులున్నారు.


మాట్లాడుతున్న కార్మిక నాయకుడు సత్యనారాయణ

## కాంగ్రెస్ లీగల్ సెల్ ఆత్మీయ సమ్మేళనం

**నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:** కాంగ్రెస్ లీగల్ సెల్ కమిటీ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక దుర్గానగర్‌లో శనివారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొని మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కమిటీ భాద్యులు ముష్కె రవికుమార్, నూతి సురేష్ కుమార్, మాదాసు శ్రీనివాస్, గడమల్ల శ్రీనివాస్ తదితరులున్నారు.


మాట్లాడుతున్న మక్కాన్‌సింగ్

## 11న జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

**నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:** 11న హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్‌లో జరుగే మాదిగల విశ్వరూప సభకు ముఖ్యఅతిథిగా వచ్చేస్తున్నారన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా, పార్టీలలో ఉన్న మాదిగలు అందరూ కూడా హైదరాబాద్‌కు తరలి రావాలని నాయకులు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బచ్చలి రజనీకాంత్, రామగుండం నియోజకవర్గం మంద రవికుమార్ మాదిగ, ధర్మారం ఇన్‌చార్జ్ పల్లె బాబు,తదితరులున్నారు.


కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

## ఎల్‌బీనగర్‌లో బీఆర్ఎస్ ప్రచారం

**నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ కో ఆప్షన్ మెంబర్ తస్నీం భాను ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెనుకబడిన ముస్లీం ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారన్నారు. మరోసారి రామగుండంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నైమా ఫర్జానా, అర్షియా, ఫిర్ దోస్, హబీబా తదితరులున్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న మహిళా నాయకురాల్లు

## ఆడబిడ్డగా ఒక్క అవకాశం ఇవ్వండి

- బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణి

**నవతెలంగాణ-గోదావరిఖని:** రామగుండం ఆడబిడ్డగా ఒక్క అవకాశం ఇవ్వాలని బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణి కోరారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గోదావరిఖని లక్ష్మీనగర్, రీగల్ షూమార్ట్, అశోక్ థియేటర్ వద్ద టీ స్టాల్స్, టిఫిన్ సెంటర్స్‌తో పాటు సంఘటిత కార్మికులను కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారిని కోరారు.


ప్రచారం చేస్తున్న బీజేపీ అభ్యర్థి సంధ్యారాణి

## సొంత గూటికి బెంద్రం రాజిరెడ్డి

- రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**నవతెలంగాణ-గోదావరిఖని:** గత కొన్ని రోజుల క్రితం బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు బెంద్రం రాజిరెడ్డి తిరిగి సొంత గూటికి చేరారు. బీఆర్ఎస్ నాయకుడు బెంద్రం రాజిరెడ్డితో పాటు 39వ డివిజన్‌కు చెందిన కలువల రమేష్, కుమ్మరికుంట మల్లయ్య, తుమ్మ రాజయ్య, రాజేందర్, జంగా రామకష్ణ రెడ్డి, రాజయ్య, మాతంగి పోచం, శ్రీనివాస్‌తోపాటు 100మందితో కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

## భారీగా దేశీదారు పట్టివేత

**నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:** రామగుండం ఎక్సైజ్ అధికారులు భారీగా దేశీదారు (మహారాష్ట్ర మద్యం), గుడుంబా తయారీలో వాడే పటిక పట్టుకున్నారు. రామగుండం ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం బల్లార్ష నుంచి వచ్చే రామగిరి ట్రైన్‌లో తనిఖీలు నిర్వహించగా, అక్రమంగా తరలిస్తున్న 155 బాటిళ్ల దేశీదారు, 150 కిలోల పటిక లభ్యమైనట్లు తెలిపారు. వీటిని నిందితులు జనరల్ బోగీలోని బాత్ రూంలో పెట్టి తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు.


వివరాలను వెల్లడిస్తున్న సీఐ

## కుల వృత్తులకు కేంద్రం ప్రోత్సాహం

- హ్యాండీక్రాఫ్ట్ అధికారులు వెంకటేశ్వర్లు, మనీష్ కుమార్

**నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:** కుల వత్తులకు కేంద్రం ప్రోత్సాహం అందిస్తుందని, సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలని హ్యాండీక్రాఫ్ట్ అధికారులు వెంకట ేశ్వర్లు, బీహార్‌కు చెందిన మనీష్ కుమార్ సూచించారు. శనివారం గోదావరిఖని మేదరి బస్తీలోని మేదరి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మేదరి కుల సభ్యులకు ప్రతి ఒక్కరికి ఉచితంగా కేంద్ర ప్రభుత్వం ఐడీ కార్డులు ఇస్తుందని, ఆర్థికంగా ఎదిగేందుకు సబ్సిడీ రుణాలు అందిస్తుందని తెలిపారు.



మాట్లాడుతున్న హ్యాండీక్రాఫ్ట్ అధికారులు

## గ్రామాల్లో జోరుగా గులాబీ శ్రేణుల ప్రచారం

**నవతెలంగాణ-ముత్తారం:** మండలంలోని ముత్తారం, ఓడేడు, లక్కారం, మచ్చుపేట, సీతంపేట, అడవీ శ్రీరాంపూర్‌తోపాటు తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. శనివారం ఓడేడులో పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ముత్తారం వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్‌రావు ఆధ్వర్యంలో, లక్కారం, మచ్చుపేటలో రైతుబంధు మండల శాఖ అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి ఆధ్వర్యంలో, ఖమ్మంపల్లిలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్ ఆధ్వర్యంలో అడవీ శ్రీరాంపూర్‌లో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మతి రమేష్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని కొనసాగించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలిపి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ముత్తారం గ్రామ ఉపసర్పంచ్ దేవనూరి సతీష్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## కాంగ్రెస్ పార్టీలోకి దీటి బాలరాజ్

**నవతెలంగాణ-గోదావరిఖని:** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దీటి బాలరాజ్, ఉల్లంగుల రమేష్, ప్రభాకర్, క్రిష్ణస్వామి, కుమార్, ఖాదీర్, టీబీజీకేఎస్ యూనియన్ నాయకుడు ఐ.రాజేశంలు రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన నడుస్తుందని, కలిసి పోరాటం చేద్దామని, పూర్వ వైభవం తీసుకొచ్చి దోపిడీని అరిగడదామని అన్నారు.


కండువా కప్పి ఆహ్వానిస్తున్న మక్కాన్‌సింగ్

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**నవతెలంగాణ-ముత్తారం:** మంథని పట్టణంలోని రాజాగృహలో ముత్తారం మండల తాపీ మేస్త్రీల సంఘం సుమారు 100 మంది గులాబీ గూటికి చేరారు. వారికి మంథని బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ శనివారం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే బీఆర్ఎస్ పార్టీలో వారు చేరినట్లు తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్, వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, రైతుబంధు మండల శాఖ అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.


కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న జడ్పీ చైర్మన్

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**నవతెలంగాణ-ముత్తారం:** మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన జనసేన పార్టీ మండల నాయకుడు తాళ్లపెల్లి రమేష్ గౌడ్, యువ నాయకులు బండి రాజు గౌడ్, దేశ్ని హరీష్‌గౌడ్‌లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మంథని ఎమ్మెల్యే, శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.అదేవిధంగా ముత్తారం మాజీ ఎంపీపీ గొర్ల రాజయ్య కాంగ్రెస్‌లో చేరగా, ఆయనకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

## అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

**నవతెలంగాణ-గోదావరిఖని:** ఒక్క అవకాశం ఇవ్వండి... రామగుండంను అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. 49వ డివిజన్ కార్పొరేటర్ సనా ఫక్రుద్దీన్, 50వ డివిజన్ అధ్యక్షుడు గుర్రం గోపికష్ణ గౌడ్ ఆధ్వర్యంలో 50వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో 100మంది కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల గుండంగా ఉన్న రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేసి ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటానని రాజ్ ఠాకూర్ అన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు


మాట్లాడుతున్న మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

## రాజ్ ఠాకూర్‌కు ఒక అవకాశం ఇవ్వండి

- కాంగ్రెస్ నాయకురాలు మనాలి ఠాకూర్

**నవతెలంగాణ-గోదావరిఖని:** రామగుండం సమస్యలపై పోరాటం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఒక అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ నాయకురాలు, రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ కోరారు. శనివారం సింగరేణి ఇల్లందు గెస్ట్‌హౌస్‌లో తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులను ఆమె కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని గత 25 సంవత్సరాలుగా ఈ ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తున్న రాజ్ ఠాకూర్‌ని గెలిపించాలని కోరారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకురాలు మనాలి

c m y k

# ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకుడు మణిగండసామి

నవతెలంగాణ-సిరిసిల్ల రూరల్:
అసెంబ్లీ ఎన్నికలలో పార్టీలు ఎన్నికల ప్రచారం కోసం అభ్యర్థులు చేసే ఖర్చును పకడ్బందీగా నమోదు చేయాలని రాజన్న సిరిసిల్ల ఎన్నికల వ్యయ పరిశీలకుడు మణి గండసామి అన్నారు. శనివారం సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి వచ్చిన వ్యయ పరిశీలకుడు జిల్లా కలెక్టర్, ఎస్పీతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు వీడియో సర్వేలెన్సు బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు వాటి పనితీరు తదితర అంశాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీ ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు. సమావేశంలో వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల్లో వ్యయ పర్యవేక్షణ ఎంతో ముఖ్యమని అన్నారు. చట్టంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థికి రూ.40 లక్షల వ్యయ పరిమితి వుందన్నారు. అభ్యర్థులు ఖర్చు విషయమై రిజిస్టర్లు నిర్వహించాలని, వ్యయ పరిశీలన బృందం అభ్యర్థుల వ్యయంపై షాడో రిజిస్టర్లు నిర్వహించాలని అన్నారు. సమావేశం అనంతరం కలెక్టరేట్‌లోని సమీకృత కంట్రోల్ రూమ్ (ఫిర్యాదు పర్యవేక్షణ కేంద్రాన్ని), ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్‌లతో కలిసి పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై 1950 టోల్ ఫ్రీ నంబర్, సీ విజిల్‌యాప్, కంట్రోల్‌రూం, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను సమీకృత ఎన్నికల జిల్లా కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమా చారం అందిస్తూ పరిష్కరిస్తున్నామని కలెక్టర్ ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి రామ కృష్ణ, ప్రత్యేక అధికారిని స్వప్న, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారులు పి బి శ్రీనివాసాచారి, జిల్లా లేబర్ అధికారి రఫీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్, చేనేత జౌళిశాఖ జిల్లా అధికారి సాగర్, లైజన్ అధికారి నర్సింహులు ఉన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు మణిగండ స్వామి

## కేంద్ర బలగాలతో కవాతు

నవతెలంగాణ / గంభీరావుపేట:
అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు భయాలను తొలగించేందుకు కేంద్ర బలగాలతో కవాతుల నిర్వహిస్తు న్నామని ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. శశిధర్ రెడ్డి అన్నారు. శనివారం గంభీరావుపేట మండల పరిధిలోని నాగం పేట కొత్తపల్లి ముచ్చర్ల గ్రామాల్లో పోలీస్ సిబ్బందితో పాటు, కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కే. శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఓటర్లు తమ ఓటును స్వేచ్ఛగా వినియో గించుకునేలా ధైర్యం నింపే విధంగా ప్రజలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంభీరావుపేట సబ్ ఇన్స్పెక్టర్ బి.మహేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


కవాతు చేస్తున్న పోలీసు సిబ్బంది

## గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చేస్తా..

- కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్

నవతెలంగాణ-వేములవాడ
ఒకసారి అవకాశం ఇస్తే గ్రామాలను అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. తొమ్మిదేళ్ల పరిపాలనలో వేములవాడ నియోజకవర్గంలోని గ్రామాలు వెనుకబాటుకు కారణం బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పలువురు ఎదురుగట్ల గ్రామం నుంచి 30 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగారం వెంకటస్వామి, సంఘ స్వామి యాదవ్, కనికరపు రాకేష్, చిలుక రమేష్ ,పులి రాంబాబు గౌడ్, వస్తాది కృష్ణ ప్రసాద్ గౌడ్, మస్తాన్ కూరగాయల కొమరయ్య, తోపాటు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

## అంబులెన్స్ తనిఖీ

నవతెలంగాణ-వీర్నపల్లి
వీర్నపల్లి మండల శివరులో శు క్రవారం రాత్రి ఎస్ఐ నవత అధ్య ర్యంలో ఓ రోగిని ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్పి వస్తున్న అంబులెన్స్‌ను ఆపి తనిఖీ చేశారు. వాహనాల తని ఖీలో భాగంగా అంబులెన్స్‌ను తనిఖీ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏఎస్ఐ కిషన్‌రావు, కాని స్టేబుల్ ఉన్నారు.


తనిఖీ చేస్తున్న పోలీసులు

## విలీన గ్రామాలను గ్రామపంచాయతీలుగా చేస్తాం..

- బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమ

నవతెలంగాణ-సిరిసిల్ల:
సిరిసిల్ల మున్సిపల్‌లో విలీనమైన గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే విలీన గ్రామాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తామని సిరిసిల్ల బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమ హామీ ఇచ్చారు. శనివారం పట్టణంలోని ఒకటో వార్డు రగుడులో ప్రజా ఆశీర్వాద పాదయాత్ర స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆమె ప్రారంభిం చారు. బీజేపీ అభ్యర్థిగా ఆడబిడ్డను తనను సిరిసిల్ల ప్రజలు ఆదరిం చాలని విజ్ఞప్తి చేశారు. పాదయాత్రలో బీజేపీ జిల్లా, మండల పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాణి రుద్రమ

## సీఈఐఆర్ టెక్నాలజీతో పోయిన ఫోన్ లభ్యం..

నవతెలంగాణ -వేములవాడరూరల్
వేములవాడ రూరల్ మండలం పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను సీఈఐఆర్ ద్వారా సమాచారం తెలుసు కున్న వేములవాడ రూరల్ పోలీసులు బాధితులకు తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మారుతి మాట్లాడు తూ మొబైల్ ఫోన్ పోయినట్లు అయితే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్)లో పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చన్నారు. సీఈఐఆర్ ద్వారా చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన వంశీకి తన ఫోన్ అందించారు.


ఫోన్ అందజేస్తున్న ఎస్సై

# చట్టాలపై అవగాహన కల్పించడానికి సదస్సులు

- జిల్లా జడ్జి ఎన్ ప్రేమలత

నవతెలంగాణ-సిరిసిల్ల:
ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించడానికి సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా జడ్జి ఎన్ ప్రేమలత అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని న్యాయస్థానం ఆవరణలో శనివారం జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సుప్రీంకోర్టు మార్గదర్శక ప్రకారం నవంబర్ 9న లీగల్ సర్వీస్ డే జరుపుకుంటు న్నామని అన్నారు. న్యాయ సేవలు అందించడం కోసం ఈ సదస్సు లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో చట్టాలపై ప్రజల్లో అవగాహన ఉండేది కాదన్నారు. ఈ అవగాహన సదస్సులతో ప్రజలకు చట్టాలపై అవగాహన కలుగుతుందని అన్నారు. జిల్లాలోనే రైతుల కోసం ముస్తాబాద్, కోనరావుపేట మండలాల్లో అగ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. అక్కడ పారా లీగల్ వలంటీర్లను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రతి కళాశాలలోని ర్యాగింగ్ నిరోధక సంఘాలను ఏర్పరచి ర్యాగింగ్ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ర్యాగింగ్ మూలంగా బాధిత విద్యార్థులే కాక ఈ నేరానికి పాల్పడిన విద్యార్థులు భవిష్యత్తు అవకాశాలు ప్రమాదంలో పడతాయన్నారు. ర్యాగింగ్ ఆకృత్యాల నుంచి విద్యార్థి లోకాన్ని కాపాడాల్సిన బాధ్యత పౌరులందరిపై ఉందని ఆమె అన్నారు. ఉత్తర న్యాయానికి లోక్ అదాలత్‌లను వినియోగించుకోవాలని ఆమె పేర్కొన్నారు. తక్కువ వ్యవధిలో ఖర్చు లేకుండా మీ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకొని మీరు చెల్లించిన కోర్టు ఫీజులను వాపస్ పొందవచ్చని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా జడ్జి ఎన్ ప్రేమలత

## ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్

నవతెలంగాణ-చందుర్తి:
వచ్చే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకోవాలని రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహ జన్ అన్నారు. శనివారం మాల్యాల గ్రామంలో ఆయన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటును సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎప్పటికప్పుడు పోలీస్ శాఖ ద్వారా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆయన వెంట సీఐ కిరణ్‌కుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ

## యువ గర్జన సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-వేములవాడ
బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి, యువజన విభాగం ఆధ్వర్యంలో ఈనెల 6న వేముల వాడ పట్టణంలో నిర్వహించనున్న యువ గర్జన సమ్మేళనానికి నియోజక వర్గంలోని విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం వేములవాడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యువ గర్జన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో యువజన విభాగం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ రాజు, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, గోలి మహేష్,నిమ్మశెట్టి విజయ్, గుండెకారుల నరేష్, మంద రాజేందర్ వనపట్ల సందీప్‌రెడ్డి, పోతు అనిల్, చెట్టిపెల్లి నరేష్, వంగ ప్రవీణ్, పసుల అంజి, కొడగంటి శ్యాం, బత్తుల మహేందర్‌యాదవ్, కాసర్ల అరుణ్, మంద శేఖర్ గబ్బర్ సింగ్, నీరటి కిరణ్ పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

## బాధిత కుటుంబాలను ఆర్థికసాయం

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో శనివారం జంగం లక్ష్మీ నరసవ్వ, బుర్క లింగం కుటుంబాలను గుండారపు కృష్ణారెడ్డి పరామర్శించారు. అధైర్యపడొద్దు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బురుక ధర్మేందర్, గుంటుక రామ రా జం, గడ్డం జితేందర్, కొర్రి ప్రమోద్, రేసు జగన్, బుర్క ఎల్లం, కొత్త శ్రీనివాస్, రమేష్, ఈసరి కిరణ్,గడ్డం వెంకటేష్, నరేందర్, రవి, బుర్క సతీష్ ఉన్నారు.

## సిరిసిల్లలో మొదటి నామినేషన్..

- స్వతంత్ర అభ్యర్థిగా లగిశెట్టి నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-సిరిసిల్ల క్రైం:
సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇండి పెండెంట్ అభ్యర్థిగా లగిశెట్టి శ్రీనివాస్ శనివారం మొట్టమొదటి నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీలో భంగపడ్డ లగిశెట్టి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసున్నట్లు తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. సిరిసిల్లలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.


నామినేషన్ పత్రాలను అందజేస్తున్న శ్రీనివాస్

## అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్ర ప్రభుత్వం

- ఓయూ జేఏసీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు భాస్కర్

నవతెలంగాణ-వేములవాడ
వేములవాడ పట్టణం బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంతో దూసుకుపోతుందని ఓయూ జేఏసీ చైర్మన్ మండల భాస్కర్ అన్నారు. వేములవాడ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మండల భాస్కర్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి పట్టం కట్టాలంటే మరోసారి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ప్రభుత్వమే రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ ఫౌండర్ జేఏసీ చైర్మన్ చెన్నమల్ల చైతన్య, డాక్టర్‌అంది కృష్ణ, ఓయూ జేఏసీ నాయకులు శేపూరి ప్రణయ్, ఓయు జేఏసీ నాయ కులు గడ్డమీది రాజశేఖర్ ఎస్ యు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్

## పలు గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-బోయినపల్లి:
బోయినపల్లి మండలంలోని బూరుగుపల్లి, గుండ్రపల్లి గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కుస రవీందర్, మండల అధ్యక్షుడు వన్నెల రమణ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి నాయకులు నాగుల వంశీ, వినోద్ పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న మేడిపల్లి సత్యం

## ప్రజాసేవే నా జీవిత గమ్యం

### భోలేనాథ్ ట్రస్టు వ్యవస్థాపకులు మోహన్ యోగి

**నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం**

ప్రజలకు సేవ చేయడం నా జీవితం గమ్యం అని బోలేనాథ్ కర్బాల ట్రస్ట్ వ్యవస్థాపకులు సొంతి మోహన్ యోగి అన్నారు. మెట్‌పల్లి పట్టణానికి చెందిన తిరునగిరి సంజీవ్‌కు రోడ్డు ప్రమాదంలో నడుము విరిగింది. విషయం తెలుసుకున్న సొంతి మోహన్ యోగి బోలేనాథ్ కర్బాల ట్రస్టు ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయనతో పాటు గ్రామ యువకులు అఖిల్, కిరణ్,అభినయ్, సతీష్, మణికాంత్, కిరణ్, కళ్యాణ్, రమేష్, రవి, గణేష్, మణి ఉన్నారు.

## మన్నెగూడెం దుర్గమ్మ ఆలయప్రతిష్టపన

**నవతెలంగాణ-మేడిపల్లి**

భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో దుర్గమ్మ ఆలయ ప్రతిష్టపన కార్యక్రమం శనివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ వేములవాడ ఆది శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల అధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జెలెందేర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోదూరులో ఎంపీపీ ప్రచారం



మాట్లాడుతున్న ఎంపీపీ

**నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూరు గ్రామంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పద కాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పోసానిపేటలో బీఆర్ఎస్ ప్రచారం

**నవతెలంగాణ-కథలాపూర్**

కథలాపూర్ మండలంలోని పోసానిపేట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు లోకబాపురెడ్డి ఇంటింటి ప్రచారం శనివారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్దినేని నాగేశ్వర్‌రావు, గ్రామ సర్పంచ్ మిట్టపల్లి గంగారెడ్డి, ఉపసర్పంచ్ బత్తుల అశోక్, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు గడిల గంగా ప్రసాద్, ప్యాక్స్ డైరెక్టర్ క్యాతం అనంతరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గంగదరి శ్రీధర్, మాజీ ఎంపీటీసీ ముదాం లక్ష్మీనాగయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిక

**నవతెలంగాణ-జగిత్యాల**

జగిత్యాలరూరల్ మండలం చల్‌గల్ గ్రామనికి చెందిన బిజెపి నాయకులు అబ్బూరి మల్లేశంగౌడ్, కాంగ్రెస్ నుంచి మాజీ సర్పంచ్ గరిమెళ్ళ రాజయ్య, బాలేలక్ష్మణ్, పెగ్గర్ల గంగారాం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎల్ల గంగ నర్సు రాజన్న, రజిత శేకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసిఫ్, ఉప సర్పంచ్‌లు పద్మ తిరుపతి, బొడ్డు బుచన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ పులి శెట్టి శ్రీనివాస్, శేఖర్, చందు, మహేష్ పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**నవతెలంగాణ-పెగడపల్లి**

పెగడపల్లి మండల పరిధిలోని రాంభద్రునిపల్లి, ఏడుమోటాలపల్లి గ్రామాల్లో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లోక నిర్మల ప్రచారం నిర్వహించారు. పేద ప్రజల తోపాటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ అన్ని వర్గాల ప్రజలకు భరోసా కల్పిస్తున్న బిఆర్ఎస్‌కే మళ్లీ ఒక్కసారి అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు ఆంజనేయులు, సర్పంచ్ కోరు కంటి రాజేశ్వర్ రావు, ఎంపీటీసీ మందపల్లి అంజయ్య పార్టీ సీనియర్ నాయకుడు గోలి సురేందం‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నగావత్ తిరుపతి నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శి లోక మల్లారెడ్డి, బండి వెంకన్న , మాజీ ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, పద్మ రాజమల్లు, ప్రదీప్,రాజిరెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణకు కరాటే శిక్షణా తరగతులు

**నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం**

ఆత్మరక్షణకు కరాటే శిక్షణా తరగతులు ఎంతో దోహదపడతాయని ప్రత్యేక అధికారి రజిత అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు శిక్షణ తరగతులను శనివారం ప్రారంభించారు. సమగ్ర సర్వశిక్ష అభియాన్‌లో భాగంగా మూడు నెలల శిక్షణ కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ శిక్షణ ఇవ్వనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ ఎట్టిన కరాటే ఆత్మరక్షణ శిక్షణ బాలికలకు తనను తాను రక్షించు కోవడానికి ఈ విద్యా ఎంతో దోహదపడు



శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులు

తుందన్నారు. ఇలాంటి కరాటే ఆత్మరక్షణలాంటి విద్యార్థినులంతా సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ రజిత సూచించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ సరిత, ఉపాధ్యాయురాలు గీత పాల్గొన్నారు.

# విశ్వకర్మ మహాసభను విజయవంతం చేయాలి

**నవతెలంగాణ -ఎండపల్లి**

విశ్వకర్మ మహాసభను విజయవంతం చేయాలని ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు కోరారు. తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ విశ్వబ్రాహ్మణ ఆత్మ గౌరవ భవన నిర్మాణ స్థలం ఉప్పల్ భగాయత్‌లో సభ నిర్వహిస్తున్న తెలిపారు. విశ్వకర్మలు ఎదుర్కొంటున్న 14 ప్రధాన సమస్యలను రాజకీయ పార్టీల దృష్టికి తీసుకెళ్లేందుకు గాను ఈ మహాసభను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.ఎండపల్లి మండల విశ్వ బ్రాహ్మణులు సకాలంలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సీపెల్లి శంకర్, ప్రధాన కార్యదర్శి మడుప మనోహర్, కోశాధికారి నాగసముద్రాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మడుప రవి, ప్రచార కార్యదర్శి ఆపుల జయం పాల్గొన్నారు.

# కమ్మరిపేటలో బీఆర్ఎస్ ప్రచారం



పథకాలు వివరిస్తున్న నాయకులు

**నవతెలంగాణ-మేడిపల్లి**

భీమారం మండలం కమ్మరిపేట గ్రామంలో ఏఎంసీ చైర్మన్ రమ్య ఆదిరెడ్డి బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మి నరసింహారావుకు మద్దతుగా శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వంగ వెంకటేశం, మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, సర్పంచి లక్ష్మి రాజారెడ్డి, కమ్మరిపేట ఎంపీటీసీ పల్లి అర్జున్, రేబాస్ మల్లయ్య , వైస్ ఎంపీపీ శ్రీనివాస్, మేడిపల్లి ఎంపీటీసీ మకిలిదాసు, కమ్మరిపేట గ్రామశాఖ అధ్యక్షుడు నాంపల్లి నరసయ్య, కొండాపూర్ రవీందర్ రావు, సీనియర్ నాయకుడు సుధవేని గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.



పరీక్షిస్తున్న వైద్యురాలు

## గిరిజన గురుకుల విద్యార్థినులకు వైద్య పరీక్షలు

**నవతెలంగాణ-మల్లాపూర్**

మండల కేంద్రంలోని స్థానిక గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు శనివారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్టు మండల వైద్యాధికారి వాహిని తెలిపారు. మందికి 128 మందిని పరీక్షించి, 28 విద్యార్థినులకు మందులను పంపిణీ చేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల వల్ల విద్యార్థులకు ఏవైనా అనారోగ్య సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మండలంలో ఆది శ్రీనివాస్ ప్రచారం

**నవతెలంగాణ-కథలాపూర్**

కథలాపూర్ మండలంలోని బొమ్మెన, తక్కళ్లపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారంటీలను ఓటర్లకు వివరించారు.



## ఆన్‌లైన్‌లో విద్యుత్ బిల్లులు చెల్లించుకోవచ్చు

### ఇబ్రహీంపట్నం సబ్ ఇంజనీర్ రాజేష్



యాప్ ను చూపిస్తున్న విద్యుత్ అధికారి

**నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం**

విద్యుత్ వినియోగదారులు ఆన్‌లైన్‌లో బిల్లులు చెల్లించుకోవచ్చని మండల సబ్ ఇంజనీర్ రాజేష్ అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మాపుర్, యామపూర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్ గ్రామాల్లో విద్యుత్ అధికారులు పర్యటించి వినియోగదారులకు గుగుల్‌ప్లే, పేటిఎం, ఫోన్‌పే యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు రాధరపు దేవదాస్, మాలేపు శంకర్, రాధరపు లింగం, ఎర్రాజి లక్ష్మీ నారయణ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

**నవతెలంగాణ-జగిత్యాలటౌన్**

జగిత్యాల పట్టణ 14వ వార్డుకు చెందిన ముద్దం రాజన్న అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ శనివారం పరామర్శించారు. అనంతరం జగిత్యాల పట్టణ బీఆర్ఎస్ నాయకులు గన్నమనేని రమణరావుకు ఇటీవల గుండె ఆపరేషన్ కావడంతో వారిని పరామర్శించారు. ఆయన వెంట నాయ కులు కూతురు శేఖర్, చిత్తారి లింగరెడ్డి, ముద్దం మల్లేశం, దొగ్గలి రాజు, నల్వాల శేఖర్, గంగా ప్రసాద్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి జువ్వాడి కృష్ణారావు పరామర్శ



పరమర్శిస్తున్న జువ్వాడి కృష్ణారావు

**నవతెలంగాణ-మల్లాపూర్** :మండలంలోని వీవీరావు పేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం పరామర్శించారు. ఆయన వెంట కోరుట్ల మాజీ జడ్పీటీసీ కొంతం రాజం, గ్రామ శాఖ అధ్యక్షుడు నానం రాకేష్, మండ్ల రాజారెడ్డి, సెల్ అధ్యక్షుడు గుగ్లావత్ రాజేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిట్టపల్లి జలపతిరెడ్డి, రఫీ, భూమేష్, బజార్ మదన్, పన్నాల లక్ష్మారెడ్డి, అచ్చ శ్రీను, తిరుపతి, నిఖిల్, అజయ్, నిఖిల్, నడిపి రాజం, పరమేష్, గుమ్ముల లింగారెడ్డి, నంద రాజేందర్ ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నవతెలంగాణ-కథలాపూర్:** మండలంలోని దూలూరు, బొమ్మెన, తక్కళపల్లి, సిరికొండ గ్రామాల్లో పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం నరహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తప్ప తాలు లేకుండా, ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. సీపీ అంజయ్య, విజయ నిర్మల, వీవోఏలు పాల్గొన్నారు.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**
**ARB. No. 170 OF 2023**

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, GODAVARI KHANI, Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund.
..........Disputant
VERSUS
K.JITHENDER REDDY & Others
2. KANKARAJU GUNDA, S/o RAJESHAM G, aged about 48 years, Occ: Overman Gdk-7 Lep, R/o. H,NO:3-2-1/11,GOUTHAMESHWARA COLONY, MANCHERIAL, MANCHERIAL,TELANGANA.
3. RAVI NEERLA, S/o KOMARAIAH N, aged about 49 years, Occ: Ep Operator Dorli Oc-1, R/o. Q,NO:930,BLOCK-67, POTHANA COLONY, GODAVARIKHANI, PEDDAPALLI,TELANGANA.
4. SUNIL SIDDA, S/o RAJAM S, aged about 35 years, Occ: Ep Operator Dorli Oc-1, R/o. FLOT NO:303,SIVALAYAM APPARTMENT, DURGANAGAR, PEDDAPALLI,TELANGANA.
5. VENKATESH SANDUPATLA, s/o RAGHUPATHI S, aged about 33 years, Occ: Prop Vamshi General Store Laxminagar, R/o. H,NO:19-7-40, LAXMINAGAR, GODAVARIKHANI, PEDDAPALLI,TELANGANA.
6. AMZAD KHAN , S/o IQBAL KHAN ., aged about 38 years, Occ: Survey Mazdoor Gdk-2 A Incline, R/o. Q,NO:D-2429, THILAKNAGAR, GODAVARIKHANI, PEDDAPALLI,TELANGANA.
…. Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 20-11-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

**DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**
**ARB. No. 168 OF 2023**

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, GODAVARI KHANI, Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund.
..........Disputant
VERSUS
MALLEPALLY SRINIVAS & Others
1. Mallepelli Srinivas S/o. Rayamallu Age: 47years, Occ: SDL/LHD Operator RGM II GDK-7 LEP, R/o. Q.no.T-420, Godavari khani, Mdl. Ramagundam, Dist. Peddapalli.
2. Kalvala Narsaiah S/o. Mallaiah Age: 53years, Occ; SGL/LHD Operator, RGM-II GDK-7 LEP, R/o. Q.no.D1447, Jawahar Nagar, Near Hanuman Temple, Godavarikhani, Mdl. Ramagundam, Dist. Peddapalli.
3. Kannepalli Ankulu S/o. Durgaiah Age: 53years, Occ: General Mazdoor, RGM-II CHP GDK OC3, R/o. Q.no.ST2-652, 8-Incline Colony, Mdl. Kamanpur, Dist. Peddapalli.
4. Sakinala Sadanandam, S/o. Ilukomuraiah Age: 36years, Occ: General Mazdoor, RGM-II CHP GDK 7 LEEP,
R/o. Q.no. T5-316, Vittal Nagar, Godavarikhani, Mdl. Ramagundam, Dist. Peddapalli.
…. Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The
above dispute is posted on 20-11-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

**DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**
**ARB. No. 173 OF 2023**

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, GODAVARI KHANI, Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund...
...Disputant
VERSUS
CHIPPA VASUDEV & Others
1. VASUDEV CHIPPA, S/o. S/0 Rajamallu, aged about: 50years, Occ: Genral Mazdoor, R/o. H NO 5-14, UPPARLA KESARAM, MANTHANI, PEDDAPALLI, TELANGANA.
2. MAHATMA GANDHI MEESA, s/0 SHANKARIAH MEESA, aged about 39 years, Occ: A0, R/o. 20-1-87/1 BUSTAND COLONY, Vill-Kanukula, Sulthanabad, DIST KARIMNAGAR, ANDRA PRADESH.
4. RAMESH KONDA, s/0 RAJAIAH K, aged about 52 years, Occ: Genral Mazdoor Gdk Oc-1, R/o. BLOCK NO:74,MDQ,NO 1026, POTHANA COLONY, 8 INCLINE COLONY, PEDDAPALLI, TELANGANA. …. Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 20-11-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

**DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**
**ARB. No. 166 OF 2023**

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, GODAVARI KHANI, Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund.
..........Disputant
VERSUS
JANAGAMA SAMPATH & Others
2. RAVINDER PARLAPALLI, S/o. DURGAIAH, Aged about 50 years, Occ: BADILI WORKER GDK 5 INC,R/o.H.NO.15-3-369/7,LB NAGAR,GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA.
3. SHANKAR JAKKULA, S/o. DASHARATHAM, Aged about 39 years, Occ: BADILI WORKER RGM-1 GDK-1 INC,R/o.H.NO: 15-3-388, LB NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, PEDDAPALLI, TELANGANA.
4. KIRAN KUMAR KODURUPAKA, S/o.VIJAY KUMAR, Aged about 41 years, Occ: SKY AUTOMOBILE PARTISIONER AT SHIVAJINAGAR MAIN ROAD, R/o. HNO:14-5-515,PARUSHURAMNAGAR, GODAVARIKHANI,PEDDAPALLI, TELANGANA.
5. YASASWI KODURUPAKA, S/o.KOMURAIAH, Aged about 41 years, Occ: SKY AUTOMOBILE MAIN ROAD SHIVAJI NAGAR GDK, R/o.HNO:16-5-24, THIRUMALANAGAR, GODAVARIKHANI, PEDDAPALLI,TELANGANA.
…. Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 20-11-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

**DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**
**ARB. No. 181 OF 2023**

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, GODAVARI KHANI, Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant
VERSUS
BASANI PRASAD & Others
1. Prasad Basani S/o. Mogili, Age: 25years, Occ: Worker At Devi Shavani Filling Station, R/o. H.no. 2-4/A25, Sripadha Colony, Manthani, Peddapalli.
2. Nirmala Nagunuri W/o. Sathyanarayana N, Age: 34years, Occ: TGT Science In Ts Model School Gangaram, R/o. H.no. 1-67/2, Venkatapur, Manthani, Peddapalli. …. Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 20-11-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

**DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**
**ARB. No. 174 OF 2023**

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, GODAVARI KHANI, Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant
VERSUS
CHALLA SRINIVAS & Others
1. SRINIVAS CHALLA, S/o. Balaiah, aged about: 49years, Occ: Kapil Agent, R/o. H.NO.4-6-426/4/F,ANNAPURNA COLONY, NTPC, PEDDAPALLI,TELANGANA.
3. SRINIVAS KUMMARI, S/O RAYAPOSHAM, aged about 39 years, Occ: Ep Operator KhairaguraBellampally, R/o H.NO. ST-2-360,, BUSTAND COLONY, Godavarikhani,Peddapally, TELANA GANA.
…. Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 20-11-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

**DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**
**ARB. No. 165 OF 2023**

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, GODAVARI KHANI, Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund.
..........Disputant
VERSUS
M.BASAVESHWAR RAO & Others
4. KARUNAKAR NARSINGOJU, S/o GOPALASWAMY N, aged about 51 years, Occ: Indra Lodge, R/o. H,NO:15-3-2129, LB NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA.
5. KRISHNA PURELLI, s/o MALLAIAH P, aged about 60 years, Occ: General Mazdoor, R/o. H,NO:9-236,ARUNAKANAGAR, SRIRAMPUR COLONY, MANCHERIAL, TELANGANA ….. Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 20-11-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

**DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**
**ARB. No. 176 OF 2023**

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, GODAVARI KHANI-2, Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant
VERSUS
RAMPALLY SRINIVAS & Others
1. Srinivas Rampally, S/o, prakasham, Age. About 57 Yrs Occ.Ifl Hm Ramagundam R/o, Q.no C-3 Rajeev Nagar Kundanpally Peddapall.telangana
3. Madhavi Gara, D/o, Rama Murthy Age,about 45 Years Occ; Principal Govt Junior College Godhavarikhani R/o H.no 5-6-163/7/1/a,krishna Nagar,ntpc RamagundamPeddapalli,telangana
…. Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 20-11-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

**DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**
**ARB. No. 161 OF 2023**

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, GODAVARI KHANI, Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund.
..........Disputant
VERSUS
MD.TAJUDDIN BABA & Others
1. TAJUDDIN BABA MOHAMMAD, S/o. Chotamiya, aged about: 32years, Occ: Edda-11 Postal Department, R/o. H.NO.12-2-414, FCI COLONY, RAMAGUNDAM, PEDDAPALLI, TELANGANA.
2. MAHABOOB ALI MOHAMMED, S/o ANKOOS MD, Aged About 57 Years, Occ: General Mazdoor Rgm-1, R/o.H.NO. 14-2-62, JAWAHAR NAGAR, GODAVARIKANI, PEDDAPALLY, TELANGANA.
…. Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 20-11-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

**DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**
**ARB. No. 183 OF 2023**

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, PEDDAPALLI, Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant
VERSUS
KOYADA CHIRANJEEVI & Others
2. RAJESWAR RAO MERUGU, S/O. IYLAIAH, AGED ABOUT 53 YEARS, OCC: FITTER GDK 10 INCLINE, R/O. Q.NO. ST2-2221, CENTENARY COLONY, 8 INCLINE COLONY, PEDDAPALLY, TELANGANA.
3. KUMARA SWAMY SEEPATHI, S/O. MEENAIAH, AGED ABOUT 49 YERAS, OCC: ECURITY GUARD S AND RG3, R/O. Q.NO. T2-1404, 8 INCLINE COLONY, KAMANPUR, PEDDAPALLY, SELECT.
6. YELLAIAH KOYYADA, S/O. CHINNA MONDAIAH, AGED ABOUT 74 YEARS, OCC: FARMER, R/O.H.NO: 2-86, MULASAL, PEDDAPALLY, SELECT. …. Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 20-11-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

**DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**
**ARB. No. 160 OF 2023**

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, GODAVARI KHANI, Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant
VERSUS
JOGINIPELLY VIJAY & Others
1. VIJAY JOGINIPELLY, S/o. Kishan Rao, aged about: 37years, Occ: Agent Of Authorited Servent, R/o. HNO-16-9-154/6, KAKATIYA NAGAR, GODVARIKHANI, PEDDAPALLI,TELANGANA.
3. RAJESHAM PALSETTI, s/o KOMURAIAH P, aged about 50 years, Occ: General Mazdur, R/o. H,NO:16-1-165/2,SHAVAGINAGAR, GODAVARIKHANI, PEDDAPALLI,TELANGANA.
…. Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 20-11-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

**DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR**
**ARB. No. 159 OF 2023**

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, GODAVARI KHANI, Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant
VERSUS
THIPPARAPU SHRAVAN KUMAR & Others
**నవతెలంగాణ-కరీంనగర్ :** ఓటరుగా గుర్తించబడి ఓటు గుర్తింపు కార్డు (ఎపిక్) లేని ఓటర్లు, 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులు ద్వారా వారి ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఎలక్షన్ కమిషన్ తెలంగాణ రాజపత్రము నెంబర్ 35ని విడుదల చేసిందని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. పోలింగ్ రోజు ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవాలంటే పోలిగ్ కేంద్రాల్లో ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్)ను చూపెట్టవలసి ఉంటుందని, ఏదేని కారణం చేత ఎపిక్ కార్డు లేని ఓటరు తన ఓటు హక్కును కోల్పోకుండా ఓటు గుర్తింపు కార్డుకు ప్రత్యామ్నాయంగా ఆధార్ కార్డ్, ఎంఎన్ఆర్ఈజీఏ జాబ్ కార్డ్, బ్యాంకు/ పోస్టాఫీసుల ద్వారా ఫోటోతో జారీ చేయబడిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ పథకం కింద జారీ చేయబడిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్‌పీఆర్ కింద ఆర్జీఐ జారీ చేసిన స్మార్ట్ కార్డ్, భారతీయ పాస్ పోర్ట్, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పీఎస్‌యూలు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోలతో జారీ చేసిన ఐడీ కార్డులు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు జారీ చేసిన ఐడీ కార్డులు, ప్రత్యేక వైకల్యం ఐడి (యుడీఐడీ) కార్డుల ద్వారా ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. ఓటరు గుర్తింపు కార్డులోని ఫోటోతో ఓటరు జాబితాలోని ఓటరు ఫోటో సరిపోలక నిర్ధారించడం సాధ్యం కానట్లయితే 12ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒక దాన్ని సమర్పించి ఓటు వేయవచ్చని తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950లోని సెక్షన్ 20ఏ ప్రకారం ఓటరు జాబితాలో నమోదు చేసుకున్న విదేశీ ఓటర్లు వారి అసలు పాస్ పోర్టు ద్వారా గుర్తించబడతారని తెలిపారు.

# దేశానికి ప్రమాదం ఆర్ఎస్ఎస్, బీజేపీ

- బహిరంగసభకు అటంకాలు కలిగించడం అప్రజాస్వామికం
- లక్షమందితో రానున్న మూడు నెలల్లో భారీ బహిరంగ సభ
- తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం



**నవతెలంగాణ - కరీంనగర్ :** దేశానికి ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రమాదమని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం ఆరోపించారు. శనివారం నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజాగర్జన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. దేశంలోని బీసీలను, దళితులను గిరిజనులలను, క్రిస్టియన్ మైనార్టీలను, అణగారిన వారిని ఏకం చేయాలని లక్ష్యంగా తెలంగాణ ప్రజాగర్జన బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భారత రాజ్యాంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు దేశాన్ని పాలిస్తునాయన్నారు. దేశ స్వాతంత్ర్యం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో ఆర్ఎస్ఎస్, బీజేపి పాత్ర లేదన్నారు. జాతీయ జెండాను గౌరవించని సెల్యూట్ చేయని ఆర్ఎస్ఎస్ ఈ దేశంలో ఉండాలా అన్నారు. దేశంలో నూటికి 60శాతం ఉన్న ఓబీసీ జనగణన ఇప్పటివరకు చేపట్టలేదన్నారు. గజ్జెల కాంతం కరీంనగర్‌లో అడుగు పెడితే ఇక్కడి కొందరి నాయకుల గుండెల్లో రైలు పరుగెడుతు న్నాయన్నారు. ముడు నెలల్లో ఇక్కడ లక్ష మందితో భారీ బహిరంగ సభ పెడుతానని తెలిపారు. ఈ సభలో సముద్రాల అజయ్, కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు జీఎస్ ఆనంద్, సర్వాయ్ పాపన్నగౌడ్ సంగం రాష్ట్ర అధ్యక్షులు కలర్ సత్తన్న, గజ్జెల ఆనంద్‌రావు, సుద్దాల లక్ష్మన్, బోత్తవెంకటయ్య, లత, కొండ్రా స్వరూప, గొర్రె రాజయ్య, క్యాదాసి ప్రభాకర్, పేట బాస్కర్, నాగరాజ్, ప్రజలు, ప్రజాసంఘాల, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో పోలీస్ 'స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్'లు ఏర్పాటు

### పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి



**నవతెలంగాణ-కరీంనగర్ క్రైం :** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సమయం ఆసన్నమవుతున్నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నిబంధనలను మరింత పకడ్బందీగా అమలుపరిచేందుకు కరీంనగర్ కమిషనరేట్‌లో 8స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీములను ఏర్పాటు చేశామని శనివారం పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి తెలిపారు. వీరికి ఎన్నికల విధులు నిర్వహించు సమయంలో ఉత్పన్నమయ్యే సమస్యలను త్వరగా సంఘటన స్థలానికి చేరుకొని నివారించుటకు మూడు రోజులపాటు అవసరమైన అన్ని అంశాలపై జిల్లా పోలీస్ హెడక్వార్టర్స్‌లో పూర్తి స్థాయిలో శిక్షణ అందించామన్నారు. ఫిజికల్ ఫిటినెస్, ఆయుధాల వాడకంపై రిఫ్రెష్ కోర్స్, శాంతి భద్రతల సమస్యలు ఎదురైనపుడు అల్లరి మూకలను చెదరగొట్టడం, అవసరమైతే లాఠీఛార్జ్ చేయు విధానం, తనిఖీలు చేసే సమయంలో తప్పించుకుపోయే వాహనాలను వెంబడించి, అడ్డగించి, క్షుణ్ణంగా తనిఖీ చేసి, ఉల్లంఘనకు పాల్పడితే తీసుకునే తగు చర్యలు తదితర అంశాలపై శిక్షణ అందించామన్నారు. తక్షణమే వారు విధులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూడడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎన్నికల నియమాల లేదా అనుమతి పరిమితుల ఉల్లంఘనలకు పాల్పడితే ఎంతటి వారైనా, ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు.

నవతెలంగాణ
13
పెద్దపల్లి
ఆదివారం | నవంబర్ 05, 2023 | www.navatelangana.com

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

నవ తెలంగాణ సుల్తానాబాద్


సమావేశంలో రఘువీర్ సింగ్

సుల్తానాబాద్ పట్టణ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం గాంధీనగర్ లోని ఈఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ హాజరై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే కర్ణాటక పరిస్థితి ఇక్కడ పునరావృతం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు పాలరామారావు గుర్రాల శ్రీనివాస్ నాయకులు పల్లా సురేష్ సురశ్యామ్ తదితరులున్నారు

## బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి

సుల్తానాబాద్-నవ తెలంగాణ



భవిష్యత్తు బాగు కోసమే యువత పనిచేయాలే అని కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణా రావు అన్నారు శనివారం ఎలిగేడు మండలం, శివపల్లి గ్రామం లోని విజయ రమణారావు నివాసంలో సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులుమాజిద్ పాషా, మోసిన్ (రష్యు), గాజుల శ్రావణ్,బాబర్, మిట్టపల్లి సతీష్, ఆగుళ్ళ సంపత్, కనపర్తి అంజి,ఆగుళ్ళ శివ, ముత్యాల ప్రశాంత్, చింతకుంట విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నెల 30న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆమని

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్




ధర్మ సమాజ్ పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ అభ్యర్థిగా బచ్చలి ఆమని ని ఎంపిక చేశారు. ఈ మేరకు పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్ చిలువేరి శ్రీకాంత్ ఆమని అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. సమావేశంలో నాయకులు ఎదుల శంకరయ్య, బచ్చలి రాజయ్య, క్యాదాశి రాజు, కుక్క అవినాష్, దెబ్బేట సందీప్, చిలువేరి శివాజీ, కనకం గణేష్, బచ్చలి అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లే

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి**

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బీఆర్ఎస్‌కి ఓటు వేసినట్లే అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.రేవంత్ రెడ్డి సిగ్గు లేకుండా, కేసీఆర్‌ను మస్కా కొట్టి, రెండు పార్టీలు కలిసి బీజేపీని ఓడించుదాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని, తెలంగాణ ప్రజలను మరో అయిదేళ్ల అంధ కారంలోకి నెట్టేందుకు భారాసా-కాంగ్రెస్ పార్టీలు పూనుకున్నాయని అన్నారు.

## కాంగ్రెస్ అర్జీ-1 కన్వీనర్‌గా శ్రీనివాస్ నియామకం

నవతెలంగాణ-గోదావరిఖని:


నియామకపు ఉత్తర్వులు అందజేస్తున్న మక్కాన్‌సింగ్

కాంగ్రెస్ పార్టీ ఆర్జీ-1 సంఘటిత, అసంఘటిత కార్మిక విభాగం కన్వీనర్‌గా జనగామ శ్రీనివాస్ గౌడ్‌ని నియమిస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ శనివారం ఉత్తర్వులు అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ దోపిడి పాలనను ప్రజలకు వివరించి, రామగుండంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించే విధంగా పని చేస్తానని జనగామ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

# మహిళా సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట

**సబ్బండ వర్గాలకు లబ్ధి చేకూరేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో**

**రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్**

నవతెలంగాణ-గోదావరిఖని:


కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చందర్

మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. శనివారం తిలక్ నగర్ డౌన్ విశ్వం కమ్యూనిటీ హాల్లో 36వ డివిజన్‌కు చెందిన గోలి స్వరూప, మెట్టు కవిత, లక్ష్మి, అయిలమ్మ, లింగమ్మ శివయ్యతోపాటు 200 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే చందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న మారాజు సీఎం కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో మహిళ సంక్షేమ తగిన ప్రాధాన్యత ఇచ్చారన్నారు.తెలంగాణ భవితకు భరోసాగా సబ్బండ వర్గాలు లబ్ధి చేకూరేలా బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించారని అన్నారు. 36వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మూల విజయరెడ్డి, కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, రాజేష్, హఫీస్, ఇందిరా, రజిత, సరోజన, సుజాత, నవీనా తదితరులున్నారు.

# సోమారపు ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ, కోల్‌సిటీ:


ప్రసంగిస్తున్న సోమారపు సత్యనారాయణ

స్వతంత్ర అభ్యర్థిగా రామగుండంలో పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ, మున్సిపల్ చైర్మన్ సోమారపు సత్యనారాయణ శనివారం పట్టణంలోని గౌతమినగర్, సంజయ్ నగర్, ఖాజిపల్లి, ఇంద్రనగర్ లో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ తాను అధికారంలో ఉన్నపుడు ప్రతీ రోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండేవాడినన్నారు. మళ్లీ గెలిపిస్తే నియోజకవర్గంలో 24 గంటలు మంచి నీరు అందించి, ఈ ప్రాంతాన్ని గ్రీను సిటీగా మార్చుతానన్నారు. కొంత మంది వందల కోట్లు ఖర్చుపెట్టి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని వారిని నమ్మవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సోమారపు అరుణ్ లావణ్య, మాజీ కౌన్సిలర్ దామోదర్, గౌతమ్, మల్లేష్, మహేందర్, భిక్షపతి, చంద్రశేఖర్ గౌడ్, వరుణ్, సంపత్, రాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 24 గంటల పాటు షిఫ్టుల వారీగా

# సర్వేలెన్సు విధులు నిర్వహించాలి

**కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**

నవతెలంగాణ-గోదావరిఖని:



సర్వేలెన్స్ చెక్‌పోస్ట్ వద్ద అధికారులు 24 గంటల పాటు అప్రమత్తంగా షిప్టుల వారిగా విధులు నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగుండం గోదావరి బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలెన్సు చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, చెక్‌పోస్ట్ వద్ద సీసీ కెమెరాలు 24 గంటలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వాహనాన్ని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పై అధికారులు తనిఖీ చేసే సమయంలో రికార్డులు చూపించాలని, పకడ్బందీగా రికార్డ్ నిర్వహణ చేయాలని అన్నారు.

# అభివృద్ధి చేశాను...గనుకే ఓట్లు అడుగుతున్నాను

**పోతన కాలనీ,న్యూమారేడుపాకలో సోమారపు ఇంటింటి ప్రచారం**

**19వడివిజన్ సీనియర్ నాయకుడు కొమ్ము గట్టయ్య 100 మందితో చేరిక**

నవతెలంగాణ-మైటింక్లైన్ కాలనీ:


కొమ్ము గట్టయ్యను ఆహ్వానిస్తున్న సోమారపు సత్యనారాయణ

మున్సిపల్ చైర్మన్‌గా,రెండుసార్లు ఎమ్మెల్యేగా రామగుండాన్ని అభివృద్ధి చేశాను, గనుకనే మళ్ళీ ఓట్లు అడుగుతున్నానని రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం 19వడివిజన్ పోతనకాలనీ,న్యూ మారేడుపాక లో ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ తాను అధికారంలో ఉన్నపుడు ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 వరకు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసానని తెలిపారు. తిరిగి మళ్లీ గెలిపిస్తే 24 గంటలు మంచి నీరు అందించి, ఈ ప్రాంతాన్ని గ్రీన్‌సిటీగా మారుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సోమారపు అరుణ్, లావణ్య, మాజీ మేయర్ రాజమణి,కుసుమ,మాజీ కార్పొరేటర్ రవి నాయక్,కదారి సురేష్,లక్ష్మీనారాయణ, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 7న పద్మశాలి సేవా సంఘం

# ప్రమాణం స్వీకారం

నవతెలంగాణ, కోల్‌సిటీ :

రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఈనెల 7న గోదావరిఖని కళ్యాణన గర్‌లోని సుమంగళ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు పద్మశాలి సేవా సంఘం కన్వీనర్ సిరిమల్ల జయ రాములు, సంఘం ప్రథమ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి సిరిపురం మాణిక్యం తెలిపారు. మార్కండేయ కాలనీలో నిర్వహించిన సంఘ సమావేశంలో వారు మాట్లాడారు. గత కమిటీలు అన్ని రద్దు చేసి కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. కొత్త కమిటీ ప్రమాణ స్వీకారం 7న ఉంటుందని పేర్కొన్నారు. నూతన కమిటీని ఇబ్బందికి గురి చేస్తూ, పత్రికా ప్రకటనలు ఇస్తున్న జిల్లా నేతలు వేముల రామ్మూర్తి, అయులు రమేష్‌లకు సంఘంతో ఎలాంటి సంబంధం లేదని వారు వివరించారు.

## ప్రజలు కాంగ్రెస్ పార్టీ

## గెలుపు ఖాయం

**చింతకుంట విజయరమణారావు**


పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయరమణారావు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

బీఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గరపడా యని,ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం నిట్టూరు, హను మంతునిపేట గ్రామాలకు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాధరపు ఆంజనే యరావు, గుజ్జుల కుమారస్వామి, ఏనుగంటి శ్రీనివాస్‌రావు, బండ లింగరావు, గన్నమ్మనేని తిరుపతి రావులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. విజయర మణా రావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే దగ్గర ప్రజాప్రతి నిధులకు ఆత్మ గౌరవం లేకనే కాంగ్రెస్ పార్టీ బాట పడుతున్నా రన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని ఆదర్శంగా

# తీర్చిదిద్దడమే లక్ష్యం

**ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



నవతెలంగాణ-మంథని

తాము అధికారంలోకి వస్తే రాబోయే రోజుల్లో మంథని నియోజక వర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నామినేషన్ వేసిన అనంతరం శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడు తూ మరొకసారి తనకు టికెట్ ఇచ్చి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించిన సోనియా గాంధీకి, కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంథని నియోజక వర్గంలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే మహిళలకు పెద్దపీట వేస్తామన్నారు బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేటకే పరిమితమైందని ఆయన విమర్శించారు.

# దేశాన్ని అమ్మేందుకు బీజేపీ కుట్ర

## విభజించు - పాలించు పాలసీతో దేశ సమగ్రతకు ముప్పు

- రైతులు, కూలీలు, కార్మికులకు వ్యతిరేకంగా మోడీ విధానాలు
- అందుకే బీజేపీని ఓడించాలి : ఎస్‌వీకే వెబినార్‌లో అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షులు డా. అశోక్ ధావలే

**హైదరాబాద్ :** దేశాన్ని కార్పొరేట్లకు అమ్మేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షులు డా. అశోక్ ధావలే అన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా వ్యాపారుల పరం చేస్తుందని చెప్పారు. బ్రిటీష్ వారు అమలు చేసిన విభజించు - పాలించు పాలసీని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నదనీ, దీనివల్ల దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లుతుందన్నారు. "బీజేపీని ఓడించాలని కిసాన్ మోర్చా ఎందుకు పిలుపునిచ్చింది" అనే అంశంపై సుందరయ్య విజ్ఞాన కేంద్రం శనివారం నిర్వహించిన వెబినార్‌లో అశోక్ ధావలే మాట్లాడారు. దేశంలో రైతులు, రైతు కూలీలు, కార్మికులు, మహిళలు, దళితులు, ఆదివాసీలు, బీసీలు, విద్యార్థులకు వ్యతిరేకంగా బీజేపీ విధానాలున్నాయనీ, అందుకే త్వరలో జరిగే ఐదు రాష్ట్రాల ఎన్నికలతో పాటు సాధారణ ఎన్నికల్లో కూడా బీజేపీని ఓడించాలని సంయుక్త కిసాన్ మోర్చా, అఖిల భారత కిసాన్ సభ పిలుపునిచ్చిందని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను దేశ రైతాంగం సమిష్టిగా ఏకతాటిపైకి వచ్చి తిప్పికొట్టిందన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో రోడ్లపై 380 రోజులు రైతులు ఆందోళన చేయడంతో మోడీ ఆ చట్టాలను వెనక్కి తీసుకున్నారని గుర్తుచేశారు. ఆ ఉద్యమంలో 750 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. అమరులకు నివాళు లర్పించారు.

మోడీ అధికారం చేపట్టిన తర్వాత దేశంలో లక్షకు పైగా రైతులు, రైతు కూలీలు ఆత్మహత్య చేసుకున్నారని నేషనల్ క్రై రికార్డ్సు బ్యూరో ప్రకటించిందనీ, ప్రపంచ ఆకలి సూచి-2023లో భారత దేశం 111వ స్థానంలో ఉందని ఆయన పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యలకు మోడీ ప్రభుత్వ విధానాలే కారణమని చెప్పారు. రైతులు పండించే ప్రతి పంటకు ఎమ్మెస్పీ ఇవ్వాలన్న స్వామినాథన్ కమిషన్ సిపార్సులను మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు, డీజిల్ రేట్లు విపరీతంగా పెంచడంతో రైతుకు సాగు భారంగా మారిందన్నారు. ప్రతి పంటకు ఎమ్మెస్పీ ప్రకటించాలనీ, రైతులు, రైతు కూలీలకు ప్రతి నెలా పెన్షన్ ఇవ్వాలని, రైతు రుణాలు మాఫీ చేయాలని అశోక్ ధావలే డిమాండ్ చేశారు. వరికి కేంద్రం ప్రకటించిన మద్దతుధర కంటే అధికంగా కేరళలో రైతులకు ఆరాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26,27,28 తేదీల్లో దేశ వ్యాప్తంగా మహా ధర్నాకు ఎస్‌కెఎంతో పాటు అన్ని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అశోక్ ధావలే చెప్పారు.

## మహాదేవ్ యాప్ పేరిట కాంగ్రెస్ అవకతవకలు

- కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

మహాదేవ్ యాప్ పేరిట కాంగ్రెస్ పార్టీ ఆర్థిక అవకతవకలకు పాల్పడు తున్నదని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ప్రతి ఒక్కరి నెంబర్ వస్తుందనీ, అప్పుడు వాళ్లు కూడా జైలుకు వెళ్లాల్సిందేనని ఎమ్మెల్సీ కవితనుద్దేశించి అన్నారు. తెలంగాణ సర్కారు గొప్పలు చెప్పిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందనీ, ఆ ప్రాజెక్టు బిగ్గెస్ట్ ఇంజినీరింగ్ బ్లండర్ అని విమర్శించారు. బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శని వారం హైదరాబాద్‌కు వచ్చారు. రాజా సింగ్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం హోటల్ కత్రియాలో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా తాను బ్యాట్ మెన్‌గా వచ్చాననీ, బీజేపీ గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పారు. ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్‌లలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో దోచుకున్నాయని ఆరోపించారు.

రాజస్థాన్ సచివాలయ ంలో కోట్లు, కిలోల కొద్దీ బంగారం దొరకడమే దానికి నిదర్శనమన్నారు. విదేశాల నుంచి కూడా ఆ పార్టీకి డబ్బులు వస్తున్నాయనీ, మహాదేవ్ యాప్ పేరిట రూ.508 కోట్లు ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ భాగేల్ కు అందాయని ఆరోపించారు. కాంగ్రెస్ గ్యారెంటీలు వర్కవుట్ కావట్లేదన్నారు. తెలంగాణ ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ ఆలస్యంతో ఎంతోమంది మరణించారని తెలిపారు. సీఎం కేసీఆర్ మంచి చేస్తారనుకుంటే నిరు ద్యోగులను మోసం చేశారని ఆరోపిం చారు.

కేసీఆర్ జాతీయ రాజకీయాలు చేద్దామనుకుంటే ఆయన బిడ్డ కవిత ఢిల్లీ లిక్కర్ కేసులో జాతీయ స్థాయి వార్తల్లో నిలిచిందని విమర్శించారు. లిక్కర్ కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి జైల్లో ఉన్నారనీ, తప్పు చేసిన వారె వ్వరూ తప్పించుకోలేరని చెప్పారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరివార్ సర్వీస్ కమీషన్‌గా మారిందని ఆరోపించారు. గత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీలపై చర్చకు సిద్ధమేనా అని ప్రశ్నించారు. హామీలన్నీ విస్మరిం చారని విమర్శించారు.

## మేడిగడ్డ బ్యారేజ్‌పై సీబీఐ విచారణ జరపాలి

- నిజానిజాలను ప్రజలకు తెలపాలి : కిషన్ రెడ్డి

**నవతెలంగాణ-భూపాలపల్లి/ మహాదేవపూర్**

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కుంగుబాటుపై సీఎం కేసీఆర్ వెంటనే సీబీఐ విచారణకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. లేదంటే ప్రభుత్వమే సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను తెలంగాణ సమాజానికి తెలపాలని కోరారు. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌లో కుంగిపోయిన పిల్లర్లు, ప్రాజెక్టును శనివారం కిషన్ రెడ్డి నేతృత్వంలో కిసాన్ మోర్చా అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, భూపాలపల్లి మంథని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థులు చందుపట్ల కీర్తి రెడ్డి, చందుపట్ల సునీల్ రెడ్డి పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా మేడిగడ్డ ప్రాజెక్టును విహంగ వీక్షణం చేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. బ్యారేజ్‌లో 20వ పిల్లర్లు కుంగిపోవడం, పగుళ్ల ఏర్పడటంతో మేడిగడ్డ ప్రాజెక్టు పూర్తిగా ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కోట్ల రూపాయల ప్రజా సొమ్మును కేసీఆర్ దుర్వినియోగం చేశారన్నారు. అతనే ఇంజినీరింగ్, కాంట్రాక్టర్ ఇతర అవతారాలెత్తి అవినీతికి పాల్పడ్డారని, ప్రజలెరికీ మేలు జరుగకపోగా సీఎం కుటుంబ సభ్యులే లబ్ది పొందారని ఆరోపించారు. ప్రాజెక్టులో జరిగిన ఘటన తెలియగానే విచారణ కోసం కేంద్ర జల మంత్రిత్వ శాఖకు లేఖ రాశానని, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు కాళేశ్వరాన్ని పరిశీలించి కేంద్రానికి కీలక అంశాలు నివేదించినట్టు తెలిపారు. ఆ నివేదికను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిందన్నారు.

## ఫాక్స్‌కాన్‌పై కేటీఆర్ తప్పుడు ప్రచారం

- టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

హైదరాబాద్‌కు రావాల్సిన కర్నాటక రాష్ట్రానికి తరలించాలంటూ డీకే శివకుమార్ ఫోక్స్‌కాన్ కంపెనీకి లేఖ రాసినట్టు మంత్రి కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం సమస్యను పక్కదారి పట్టించేందుకు కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ వార్ రూమ్ నుంచి డీకేతో మాట్లాడామనీ, ఆయన లేటర్‌హెడ్ ట్యాపర్ చేసినట్టు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందని తెలిపారన్నారు. గ్రామ, బూతు స్థాయి నాయకుడిలా కేటీఆర్ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ను బదనాం చేసేలా ఆయన ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఫేక్ న్యూస్, మార్ఫింగ్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఓయూలో బస్సు పెట్టి కర్నాటకకు రమ్మంటే కేటీఆర్ రాలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళారీ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు.

# 15 రోజులు... 54 నియోజకవర్గాలు

## సీఎం కేసీఆర్ ప్రచారం షెడ్యూల్ ఖరారు

**నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 13 నుంచి 28వ తేదీ వరకు 15 రోజుల్లో 54 నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం చేసేలా ప్రణాళిక రూపొందించారు.

ఇప్పటి వరకు 30 నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభల పేరుతో సుడిగాలి పర్యటనలు చేస్తూ, పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న ఆయన ఈ స్పీడ్‌ను మరింత పెంచారు. రోజూ కనీసం మూడు నుంచి నాలుగు నియోజవర్గాల్లో జరిగే బహిరంగ సభల్లో ఆయన పాల్గొంటారు. ఈ నెల 9 నుంచి 12 వరకు జరిగే సభల షెడ్యూల్ గతంలోనే ఖరారైన విషయం తెలిసిందే. ఈ నెల 9న సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో నామినేషన్లు దాఖలు చేస్తారు.

25న హైదరాబాద్‌లో జరిగే ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొంటారు. 28వ తేదీ వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజవర్గాలతో పాటు తాను పోటీచేస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో జరిగే సభతో ఎన్నికల ప్రచారాన్ని ముగిస్తారు.

## దేశానికి దిక్సూచి తెలంగాణ మోడల్

- షోలాపూర్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో**

దేశానికి తెలంగాణ మోడల్ దారిచూపుతుందనీ, సీఎం కేసీఆర్ పాలనలో అన్నిరంగాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మహారాష్ట్రలో చేనేత కార్మికుల బాధలు, కష్టాలు తీరాలంటే తెలంగాణ నమూనానే ఏకైక పరిష్కారమని అభిప్రాయపడ్డారు. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా షోలాపూర్ వెళ్లిన ఆమె అక్కడి వస్త్ర పరిశ్రమలను సందర్శించి, వాటి నిర్వాహకులు, కార్మికులతో మాట్లాడారు. దానికి సంబందించిన వీడియోను ఆమె ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మహారాష్ట్రలోని పరిశ్రమలకు నీరు, విద్యుత్ కొరత తీవ్రంగా ఉన్నాయనీ, కరెంటు చార్జీలు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. మౌలిక సదుపాయాలు కూడా సరిగ్గా లేవన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలవుతున్న పథకాలను ఆమె వివరించారు.

# బీజేపీకి వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్యం

- ఎన్ఈపీ, ఫీజుల పెంపుపై ఆగ్రహం
- 16 విద్యార్థి సంఘాలతో కూటమి
- కేంద్రం తీరును తప్పుబడుతూ భారీ ఎత్తున ప్రచారానికి ప్రణాళికలు



**న్యూఢిల్లీ :** కేంద్రంలోని అధికార బీజేపీకి వ్యతిరేకంగా విద్యార్థులు ఏకమయ్యారు. బీజేపీని, నూతన విద్యా విధానం (ఎన్ఈపీ), క్యాంపస్‌లలో మతతత్వం, ఫీజుల పెరుగుదలను వ్యతిరేకిస్తూ దాదాపు 16 విద్యార్థి సంఘాలు చేతులు కలిపాయి. ఇందులో వామపక్ష, ప్రతిపక్షాలకు చెందిన విద్యార్థి సంఘాలు ఉన్నాయి. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, సీఆర్జేడీ, డీఎంకే విద్యార్థి విభాగం, ఎన్ఎస్‌యూఐ, సమాజ్‌వాదీ ఛాత్ర సభ వంటి పేరు పొందిన విద్యార్థి సంఘాలు ఇందులో ఉన్నాయి. ఎలాంటి సంప్రదింపులు జరపకుండానే తీసుకొచ్చిన ఎన్ఈపీని విద్యార్థి సంఘాలు తప్పుబట్టాయి. ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచి ముఖ్యమైన భాగాలను తొలగించి విద్యారంగానికి మతం రంగు పూస్తున్నారని ఆరోపించాయి. ఈ మేరకు ఈ విద్యార్థి సంఘాలు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. " విద్యారంగం విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి గతంలో ఎన్నడూ లేని విధంగా మరింత స్పష్టంగా ఉన్నది. ప్రభుత్వ విద్యా వ్యవస్థలను నిర్వీర్యం చేసి రాజ్యాంగ దృష్టికి ప్రాథమికంగా విరుద్ధంగా ఉండే మత విధ్వంసక పథకంతో భర్తీ చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నది. దేశం పేరు ఇండియాను పుస్తకాల నుంచి తొలగించే ప్రయత్నాన్ని బీజేపీ ఇప్పటికే మొదలు పెట్టింది" అని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. వచ్చే ఏడాది దేశంలో లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్నాయనీ, అలాగే, బీజేపీ ప్రభుత్వాన్ని నియంత్రించే ప్రపంచంలోనే అతిపెద్ద ఫాసిస్టు సంస్థ ఏర్పడి 2025 నాటికి వందేండ్లు పూర్తి చేసుకుంటున్నదని ఆరెస్సెస్‌ను పరోక్షంగా ఉటంకిస్తూ వెల్లడించాయి.

### 'విద్యార్థులకు తెలిసేలా ప్రచారం'

ఎన్ఈపీ ప్రేరిత ఫీజుల పెంపుపై తాము దేశవ్యాప్తంగా త్వరలోనే ప్రచారాన్ని నిర్వహించి విద్యార్థులకు తెలియబరుస్తామని ఎస్ఎఫ్ఐ జనరల్ సెక్రెటరీ మయూఖ్ బిశ్వాస్ అన్నారు. క్యాంపస్‌లలో కాషాయీకరణను సహించబోమని స్పష్టం చేశారు. ఎన్ఈపీ దేశ సమగ్రత, సహకార సమాఖ్య విధానాన్ని వ్యతిరేకమని డీఎంకే విద్యార్థి విభాగం హెడ్ సివిఎంపి ఎళిలరసన్ ఆరోపించారు. బీజేపీ పాలనలో ప్రయివేటీకరణ దారుణంగా పెరిగిపోతున్నదని సీఆర్జేడీ జనరల్ సెక్రెటరీ ప్రియాంక భారతి ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ పాలనలో యూనివర్సిటీలలో ఫీజులు పెరిగాయనీ, జేఎన్‌యూ వంటి క్యాంపస్‌లలో పోరాటాలు జరిగాయన్నారు.విద్య కేంద్రీకరణ, ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు భారీ ప్రచారానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయని భారతి ఆరోపించాం

# నేనెందుకు కబ్జాలు చేస్తా?

- నాకే ఏడెనిమిది వందల ఎకరాల భూముంది
- కేసీఆర్ అంటే విశ్వాసం...బీఆర్ఎస్ అంటే భరోసా
- అధికారంలోకి మళ్లీ మా ప్రభుత్వమే
- కాళేశ్వరంపై కమిటీ రిపోర్టు..ఎలక్షన్స్ స్టంట్ : ప్రెస్‌క్లబ్ మీట్ ది ప్రెస్‌లో మంత్రి మల్లారెడ్డి



**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

'నేనెందుకు కబ్జాలు చేస్తా? నాకే ఏడెనిమిది వందల ఎకరాల భూముంది. కష్టపడి సంపాదించున్న. తెలంగాణలో జరిగిన అభివృద్ధితో నా ఆస్తుల విలువ అమాంతం పెరిగింది. కబ్జా చేసినట్టు నిరూపించండి. అది నిజమైతే నేనే దగ్గరుండి రిజిస్ట్రేషన్ చేయిస్తా. ఎవరిష్టమొచ్చినట్టు వారు మాట్లాతారు. దారిన పోయే దానయ్య చేసే ఆరోపణలు పట్టించుకోను' అని మంత్రి మల్లారెడ్డి అన్నారు. 'కిషన్‌రెడ్డి లేఖ రాశారంట..డ్యామ్ స్టేఫీ వాళ్లు వచ్చి కాళేశ్వరం అడుగుకుపోయిరంట...డ్యామ్ పనికిరాదని నివేదిక ఇచ్చిరంట..ఒక్కరోజులో ఇదంతా సాధ్యమా? బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి కాళేశ్వరంపై కమిటీ రిపోర్టు ఇచ్చింది. ఇదంతా ఎన్నికల స్టంట్' అని విమర్శించారు. కేసీఆర్ అంటే విశ్వాసమనీ, బీఆర్ఎస్ అంటే భరోసా అని చెప్పారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని నొక్కి చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతున్నదనీ, అన్నింటిలోనూ నెంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పారు. 56 ఏండ్లు పాలించిన కాంగ్రెసోళ్లు కరెంటు ఇచ్చే అవకాశమున్నా ఇవ్వలేకపోయారనీ, సరిపోను నీళ్లున్నా ప్రజలకు అందించలేకపోయారని విమర్శించారు. వాళ్లకు పరిపాలించ చేత కాలేదన్నారు. రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్ష పదవి కొనుక్కుని సీట్లు అమ్ముకుంటున్నాడని కాంగ్రెస్ నేతలే ఆరోపిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ఆలూలేదు సూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టుగా కాంగ్రెసోళ్లు అప్పుడే తాము గెలిచి ఎమ్మెల్యేలు అయినట్టు భ్రమించి మంత్రి పదవుల కోసం కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. కర్నాటకలో కాంగ్రెస్ గెలిచిందని జబ్బలు సరుసుకుంటే సరిపోదన్నారు. దేశమంతటా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే బీజేపీ గెలుస్తూ వస్తోందన్నారు. ప్రాంతీయ పార్టీలున్న చోట్ల బీజేపీ పప్పులు ఉండకట్లేదన్నారు. పాలనలో ప్రజలపై భారాలు మోపే విషయంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనని విమర్శించారు. మోడీ పాలన మస్తు ఫిరమైపోయిందనీ, ధరలు పెంచుకుంటూ పోతే పేదలు ఎట్లా బతుకుతారని ప్రశ్నించారు. రాష్ట్ర సంపద పెంచుడు...పేదలకు పంచుడు ఒక్క కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాకనే మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతున్నదన్నారు. తాను విద్యాసంస్థలు, యూనివర్సిటీ పెట్టి దేశంలోనే ఎక్కడా లేని విధంగా 220 కోర్సుల్లో విద్య అందిస్తున్న ఘనత తనదన్నారు. 40వేలకు పైగా విద్యార్థులు తమ కళాశాల్లో ఇంజినీరింగ్ విద్య అభ్యసిస్తున్నారని చెప్పారు. తనకే డబ్బులు ఫుల్‌గా ఉన్నాయనీ, వేరేవాళ్ల ఆస్తులను కబ్జా చేయాల్సిన అవసరం తనకు లేదని కొట్టిపడేశారు. జవహర్‌నగర్‌లో 40 వేల మంది పేదలకు ఇండ్ల స్థలాల సమస్యను క్లియర్ చేసిన ఘనత తనదన్నారు. డంపింగ్ యార్డుతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే తట్టుకోలేక కేటీఆర్ వెంట పడి అక్కడ చెత్త ద్వారా విద్యుత్ తయారు చేసే ప్లాంట్ పెట్టించామన్నారు. 300 మంది కాదు..ఎంత మంది అయినా సరే తనపై పోటీ చేసే హక్కుందనీ, ప్రజలు తననే ఆశీర్వదిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేణుగోపాలనాయుడు, రవికాంత్‌రెడ్డి, గోపరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ నివేదికలో తొందరపాటు అంశాలున్నాయి

- ఎన్‌డీఎస్ఏ కు రజత్ కుమార్ లేఖ

**నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి -హైదరాబాద్**

మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించి జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ లేవనెత్తిన అంశాలు, ఆరోపణలపై తగిన వివరాలతో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. నివేదికకు సంబంధించి వివరణ ఇస్తూ నీటిపారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మెన్‌కు లేఖ రాశారు. "నివేదికలో చాలా వరకు సంబంధం లేని అంశాలున్నాయి. వాస్తవాలను పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదు. రాష్ట్ర అథారిటీ ఇచ్చిన వివరాలను పూర్తిగా పరిశీలించలేదు. నివేదికలో తొందరపాటు అంశాలున్నాయి. విచారణ పూర్తికాకుండా కుంగుబాటుకు సరైన కారణాలు నిర్ధారించలేం. ప్రస్తుత స్థితిలో కేంద్ర అథారిటీతో అంగీకరించలేం. క్వాలిటీ కంట్రోల్ సరిగా లేదన్న అభిప్రాయంతో ఏకీభవించలేం" అని రజత్ కుమార్ లేఖలో పేర్కొన్నారు.

కుంగిన ఆనకట్టను పరిశీలించిన అనంతరం జాతీయ అథారిటీ ఇచ్చిన నివేదికపై నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈఎన్సీలు, ఇంజినీర్లతో సమావేశమైన ఆయన నివేదికలోని అంశాలపై చర్చించారు. అనంతరం అథారిటీ చైర్మన్కు లేఖ ద్వారా వివరణ ఇచ్చారు.

### మేం సిద్ధం: ఎల్ అండ్ టీ

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డిజైన్లు, నాణ్యతా ప్రమాణాలకు లోబడే మేడిగడ్డ ఆనకట్టను నిర్మించామని, ఏడో బ్లాక్ దెబ్బతిన్న కొంత భాగాన్ని పునరుద్ధరించేందుకు కట్టుబడి ఉన్నామని లార్సెన్ అండ్ టుబ్రో సంస్థ ప్రకటించింది. ఆనకట్ట పునరుద్ధరణ పనులకు సంబంధించి ఆ సంస్థ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డిజైన్లు, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఆనకట్ట నిర్మించి 2019లో అప్పగించినట్టు పేర్కొంది. మేడిగడ్డ ఆనకట్ట ఐదు సార్లు వరద సీజన్లను ఎదుర్కొందని తెలిపింది. మేడిగడ్డ అంశం ప్రస్తుతం సంబంధిత అధికార వర్గాల పరిశీలన, విచారణ, చర్చల్లో ఉందని ఎల్అండ్ వివరించింది. తదుపరి కార్యాచరణపై అధికారులు నిర్ణయానికి వచ్చిన వెంటనే దెబ్బతిన్న భాగాన్ని పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపింది.

## ఈనెల 7న 'హనుమంతుడు అందరివాడే' బుక్ రిలీజ్

- కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ వెల్లడి



**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

నా 50 ఏండ్ల రాజకీయ అనుభవాన్ని కూర్చి 'హనుమంతుడు అందరివాడే' పేరుతో నా జీవిత చరిత్ర పుస్తకాన్ని రాస్తున్నట్టు మాజీ ఎంపీ వి హనుమంతరావు వెల్లడించారు. విద్యార్థి, యూత్ కాంగ్రెస్, పీసీసీ అధ్యక్షులుగా, కేంద్ర, రాష్ట్ర మంత్రిగా నా అనుభావాలను పొందుపరిచినట్టు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వచ్చే తరం వారికి తెలియాలంటూ బుక్ రాస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చౌహన్, కర్నాటక మంత్రి బొసురాజు, దీపాదాస్ మున్షి హాజరు కానున్నారు.

## వైఖరి మార్చుకోకుంటేబీజేపీని భూస్థాపితం చేస్తాం

- తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ఎస్సీలను వర్గీకరించే అంశంపై బీజేపీ వైఖరి మార్చుకోకుంటే ఆ పార్టీని రాష్ట్రంలో భూస్థాపితం చేస్తామని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ హెచ్చరించింది. శనివారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో జేఏసీ చైర్మెన్ చెరుకు రాంచందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆ సమావేశాన్ని ఉద్దేశించి రాంచందర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇల్లును, బీజేపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామనీ, ప్రధాని మోడీని అడ్డుకుంటామని హెచ్చరించారు. సుప్రీంకోర్టు ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయడానికి వీలుకాదని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. కిషన్ రెడ్డి, మోడీలు మాలల, రాజ్యాంగ వ్యతిరేకులని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాలల పంతం - బీజేపీ అంతం అనే నినాదంతో ఆ పార్టీని ఓడిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జేఏసీ కన్వీనర్ నల్లాల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## అమెజాన్ ఉద్యోగుల భారీ సమ్మె

- ఒక్క పౌండ్ వేతనం పెంపుపై ఆందోళన




**లండన్ :** దిగ్గజ రిటైల్ కంపెనీ అమెజాన్‌కు ఉద్యోగ, కార్మికులు సెగ చూపిస్తున్నారు. బ్లాక్ ఫ్రైడే పేరుతో సమ్మె చేపడుతున్నట్టు హెచ్చరించారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతమైన కంపెనీ తమ ఉద్యోగులకు కేవలం ఒక్క పౌండ్ మాత్రమే వేతనం పెంచడంతో యాజమాన్యంపై ఆ వర్గాల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలోనే బ్రిటన్‌లో వచ్చే మంగళవారం నుంచి శుక్రవారం వరకు సమ్మె చేయనున్నట్లు అమెజాన్ ఉద్యోగులు తెలిపారు. నవంబర్ 24న బ్లాక్ ఫ్రైడే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే నాలుగు రోజుల పాటు వాక్ అవుట్ నిరసన చేపట్టారు. ఒక్క పౌండ్ వేతనం పెంపును నిరసిస్తూ కొవెర్టి వేర్‌హౌజ్ వద్ద 1000 మంది పైగా కార్మికులు ఆందోళన చేయడానికి సిద్దం అవుతున్నారు.

ప్రస్తుతం పది గంటల పని విధానంతో గంటకు 11.80 పౌండ్లు మాత్రమే చెల్లిస్తుందని.. ఇది తమ జీవన వ్యయాలకు సరిపోవడం లేదని జీఎంబి ఆర్గనైజర్ రాచెల్ ఫాగస్ పేర్కొన్నారు. ఒక్క పెద్ద కార్పొరేషన్‌లో కార్మికులకు అతి తక్కువ చెల్లింపులు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొవెంట్రిలోని తమ సమ్మె బ్రిటన్‌లోని మొత్తం లాజిస్టిక్‌ను ప్రభావితం చేయనుందని ఆమె తెలిపారు. అమెజాన్ తన వేతన పెంపు ప్రాధాన్యతల్లో మార్పులు చేయాలని రాచెల్ డిమాండ్ చేశారు.

## అంచనాలు మించిన ఎస్‌బీఐ..

- క్యూ2లో రూ.14,330 కోట్ల లాభాలు




**న్యూఢిల్లీ :** దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మార్కెట్ నిపుణుల అంచనాలు మించి ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో ఎస్‌బిఐ నికర లాభాలు 8 శాతం వృద్ధితో రూ.14,330 కోట్లుగా నమోదయ్యాయి. రూ.14,220 కోట్ల మేర లాభాలు ఆర్జించే అవకాశాలున్నాయని మార్కెట్ నిపుణులు తొలుత అంచనా వేశారు. కాగా.. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.13,265 కోట్ల లాభాలు సాధించింది. క్రితం క్యూ2లో ఎస్‌బిఐ నికర వడ్డీపై ఆదాయం (ఎన్ఐఐ) 12.3 శాతం పెరిగి రూ.39,500 కోట్లుగా చోటు చేసుకుంది. రుణాల జారీలో 12.39 శాతం వృద్ధి నమోదయ్యింది. విదేశీ కార్యాలయాల రుణాలు రూ.5 లక్షల కోట్ల మార్క్‌ను చేరాయి. మొత్తం బ్యాంక్ డిపాజిట్లలో 11.91 శాతం వృద్ధి చోటు చేసుకుందని ఆ బ్యాంక్ తెలిపింది.

గడిచిన సెప్టెంబర్ త్రైమాసికం ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.55 శాతానికి తగ్గాయి. 2022 ఇదే సెప్టెంబర్ నాటికి 3.52 జిఎన్‌పిఎలు ఉన్నాయి. క్రితం క్యూ2 ముగింపు నాటికి ఎస్‌బీఐ నికర ఎన్‌పిఎలు ఏకంగా 0.64 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే కాలానికి 0.80 శాతంగా ఉన్నాయి. 2023 సెప్టెంబర్ నాటికి బ్యాంక్ మొత్తం డిపాజిట్లు 11.91 శాతం పెరిగి రూ.46.89 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

### బిఒబి లాభాల్లో 28శాతం వృద్ధి

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి) 2023-24 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 28.4 శాతం వృద్ధితో రూ.4,253 కోట్ల నికర లాభాలు సాధించింది. బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ)6.5 శాతం పెరిగి రూ.10,831 కోట్లుగా చోటు చేసుకున్నట్లు పేర్కొంది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో రూ.1,826 కోట్లుగా ఉన్న వడ్డీయేతర ఆదాయం.. గడిచిన క్యూ2లో ఏకంగా రూ.4,171 కోట్లుగా నమోదయ్యింది.

## క్రోమ్‌లో దీపావళి ఆఫర్లు

**హైదరాబాద్ :** దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక డిస్కౌంట్లను అందిస్తున్నట్లు టాటా గ్రూపునకు చెందిన క్రోమ్ తెలిపింది. 'ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్' క్యాంపెయిన్‌లో తమ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోనూ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు, గృహోపకరణాలు, స్మార్ట్‌ఫోన్లు, ఇతర విభాగాల ఉత్పత్తులపై పలు ఆకర్షణీయ ఆఫర్లను అందిస్తున్నామని పేర్కొంది. తగ్గింపు ధరలు నవంబర్ 15 వరకు అందుబాటులో ఉంటాయని తెలిపింది.

## బోస్టన్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌తో అపోలో జట్టు

**చెన్నయ్ :** అడ్వాన్స్ పెడియాట్రిక్ కేర్‌లో విజ్ఞానాన్ని పంచుకోవడానికి అమెరికా కేంద్రంగా పని చేస్తున్న బోస్టన్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌తో జట్టు కట్టినట్లు అపోలో హాస్పిటల్స్ వెల్లడించింది. ఇందుకోసం పెడిసింక్ 2023 కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొంది. రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశంలో పెడియాట్రీషన్లకు సబ్ స్పెషాలిటీస్‌పై మరింత అవగాహన పెంచినట్లు అపోలో హాస్పిటల్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ సనీతా రెడ్డి పేర్కొన్నారు.

## నగరంలో లెక్కో కుచీనా షోరూం ఏర్పాటు

**హైదరాబాద్ :** ఇటాలియన్ ప్రేరేపిత మాడ్యులర్ కిచెన్‌లు, వార్డ్‌రోబ్‌లకు చెందిన లెక్కో కుచీనా హైదరాబాద్‌లోని నాగోల్‌లో కొత్త షోరూంను తెరిచింది. దాదాపు 2000 చదరపు అడుగుల్లో దీన్ని ఏర్పాటు చేసింది. నాణ్యత విషయంలో రాజీ పడకుండా, అత్యంత సున్నితమైన డిజైన్‌లను అందరికీ అందుబాటులో ఉంచాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నామని లెక్కో కుచీనా బిజినెస్ హెడ్ త్రిశూల్ డెవంగ, స్టోర్ పార్ట్‌నర్ రామ్ మోహన్ రావు పేర్కొన్నారు. తమ ఉత్పత్తులకు జర్మన్ ఇంజనీరింగ్ నాణ్యత హామీ ఇస్తున్నామన్నారు 2025 నాటికి దేశ వ్యాప్తంగా విస్తరించాలని నిర్దేశించుకున్నామన్నారు.

## రెకిట్ నుంచి ఎసిడిటి తగ్గించే సిరప్

**హైదరాబాద్ :** ఎసిడిటి, గుండెల్లో మంటను తగ్గించడంలో సహాయపడే గావిస్కాన్ డబుల్ యాక్షన్ సిరప్‌ను ఆవిష్కరించినట్లు రెకిట్ తెలిపింది. ఆరోగ్యం, పోషకాహారం ఉత్పత్తుల కంపెనీ రెకిట్ ఈ కొత్త సిరప్‌ను తెలంగాణ మార్కెట్లోకి విడుదల చేసినట్లు శనివారం వెల్లడించింది. కడుపులో మంట వంటి లక్షణాలను గుర్తించడం చాలా కీలకం, ఛాతీలో అసౌకర్యాన్ని తగ్గించడానికి గావిస్కాన్ ఉపయోగపడుతుందని ఆ సంస్థ తెలిపింది.

## బీఆర్ఎస్‌లో చేరిన రాకేష్‌రెడ్డి

**నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో**

బీజేపీ నుంచి వరంగల్ ఈస్ట్ టిక్కెట్ ఆశించి భంగపడి, ఆపార్టీకి రాజీనామా చేసిన రాకేష్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన్ని మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వాదానికి రూపురేఖను ఇచ్చిన వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. గొప్ప విజన్‌తో ఐటీ రంగాన్ని మంత్రి కేటీఆర్ ముందుకు తీసుకెళ్తున్నారనీ, భవిష్యత్ తెలంగాణ నిర్మాత ఆయనేనని చెప్పారు. మూడోసారి బీఆర్ఎస్ విజయం సాధించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన సయ్యద్ ఇబ్రహీం

- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కేటీఆర్

**నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో**

కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనారిటీ నేత సయ్యద్ ఇబ్రహీం శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆపార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రి కే తారకరామారావు గులాబీ కండువా కప్పి ఆయన్ని పార్టీలోకి ఆహ్వానించారు. తిరిగి సొంతగూటికి చేరినట్టు ఈ సందర్భంగా ఇబ్రహీం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విజయం కోసం తాను పనిచేస్తానని చెప్పారు.